# దేవుడెవరు?

(WHO IS GOD)

రచయిత

పండిత **Ch.** ఫ్రాన్సిస్

'సాహిత్య సుధాకర'

# ఉపోద్ఘాతము

పూర్వము ఈ భరతఖండమున మహర్షులు కొందరు నిరంతర పరిశోధనలు గావించి ఆత్మతత్వమును తమ దృష్టికి గోచరించిన తీరున నిర్ణయించి మిథ్యాజ్ఞానసమాచ్ఛాదితంబై సంసారపంకనిమగ్నమగు యీ లోకము నుదరింప దలంచి, యాతత్వములనెల్ల సంగ్రహముగ ప్రపంచమునకుపదేశించిరి. వారు రచించి లోకమునకు ప్రసాదించిన సూత్ర గ్రంథములే దర్శనములని వ్యవహరింపబడు చున్నవి.

"దర్శతే తత్వమనేన" యను వ్యుత్పత్తిని బట్టి తత్వబోధకములగు 'దర్శనముల'ను వ్యవహార మన్వర్థమగుచున్నది. మోక్షస్వరూప సాధనములను నిరూపించునవి దర్శనములు.

దర్శన గ్రంథములు ద్వివిధములు – 1) ఆస్తిక దర్శనములు, 2) నాస్తిక దర్శనములు. వేదప్రమాణము నంగీకరించి గౌతమఋషిచే రచించబడిన 1) న్యాయశాస్త్రము, కాణాదునిచే లిఖింపబడిన 2) వైశేషికము, కపిలమునిచే వ్రాయబడిన 3) సాంఖ్యము, పతంజలి మహర్షిచే రచింపబడిన 4) యోగ దర్శిని, జైమినిచే ననుగ్రహింపబడిన 5) పూర్వమీమాంస, బాదరాయణుని వలన యివ్వబడిన 6) ఉత్తరమీమాంస అనునివి యారును యాస్తిక దర్శనములు. వీనినే వైదిక దర్శనములందురు.

వేదప్రమాణము నంగీకరింపని చార్వాకాదుల వలన రచింపబడిన – 1) చార్వాకదర్శనము, 2) బౌద్దదర్శనము, 3) జైన దర్శనము, 4) ఆర్హత దర్శనము, 5) దిగంబర దర్శనము. 6) సౌమదర్శనము యను నీ ఆరును నాస్తిక దర్శనములు.

ప్రమాణమనగా తెలుపునది; తెలియువాడు ప్రమాత; ప్రమేయమన తెలియబడునది; తెలియుట ప్రమితి యనబడు చున్నది. ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శబ్దము, సంభవము, ఐతిహ్యము, అర్థాపత్తి, అభావముయను నీ అష్ట ప్రమాణములు ఆస్తిక దర్శనములకు యాధారములు. వేద తాత్పర్యమును నిర్ణయించుటకును. ఆ

నిర్ణయమును సమర్థించుటకును మాత్రమే ప్రత్యక్షానుమానాది ప్రమాణములు స్వీకరింపబడినవి.

నాస్తికులగు చార్వాకులు దేహోత్పత్తితోడనే జీవోత్పత్తిని, దాని నాశనముతో జీవుని నాశనము నొప్పుకొనుచున్నారు. పరమాత్మను, పరలోకమును వారంగీకరింపరు. ఒక ప్రత్యక్ష ప్రమాణమును దప్ప మిగతా యనుమానాది ప్రమాణములను కూడ వారంగీకరింపరు. ఇక బౌద్ధులును జైనులును ప్రత్యక్షాది నాలుగు ప్రమాణములను, అనాది జీవులను మోక్షమును నొప్పుకొందురు. చారువాకులకును బౌద్ధులకునుగల భేదమిదియే. కాని, నాస్తికత్వము, వేదేశ్వరులనింద, జగత్కర్త ఎవ్వడును లేడుయను నిత్యాది విషయములందందరు సమానులే.

వ్యాసమహర్షిచే సంస్కృతమునందు సూత్ర ప్రాయముగా బ్రహ్మసూత్ర దర్శనశాస్త్రము వ్రాయబడెను. వేదముల యొక్క అంతిమోపదేశమై యున్నందున నియ్యది వేదాంతశాస్త్ర మనబడుచున్నది. ఈ శాస్త్రమునకు ఆరు వైదిక దర్శనములు పూర్వాంగములనబడుచున్నవి. బ్రహ్మ సూత్రదర్శన శాస్త్రమందు మోక్షదాయకమగు పరమాత్మను గూర్చి విపులముగా నుపదేశింపబడి యున్నది.

క్రీ.శ. 684వ సంవత్సరమున వైశాఖశుద్ధ పంచమినాడు ఆది శంకరాచార్యులవారు కేరళరాష్ట్రములో జన్మించిరి. వీరు అద్వైతమత ప్రబోధకులు. వీరు అక్కాలపు పండితులలో నగ్రగణ్యులగు మండల మిశ్రను కాశ్మీరమున నోడించి నాలుగు పీఠములను స్థాపించిరి. అవేవనగా 1) తూర్పున పూరీజగన్నాథము, 2) దక్షిణమున–శారదాపీఠము, 3) పడమర–ద్వారక కాళికాపీఠము, 4) ఉత్తరమున-బదరిక జ్యోతిర్మఠపీఠము.

"ప్రజ్ఞానంబ్రహ్మ; అహం బ్రహ్మాస్మి; తత్వమసి. అయమాత్మా బ్రహ్మ"యను నీ మహా వాక్యములు శంకరాచార్యులుపదేశించిరి. వీటి నాధారముగా గొని నేటి నవీన వేదాంతులు జీవుడే దేవుడని వారించుచున్నారు. స్వామి దయానంద సరస్వతి 'సత్యార్థప్రకాశిక'లో

ఏకాదశ సముల్లాసమునందు ఆదిశంకరుని అద్వైత వాదమును ఖండించి జీవుడు వేరు – దేవుడు వేరని నిరూపించిరి.

శ్రీ మధ్వాచార్యులవారు ద్వైత సిద్ధాంతమును స్థాపించి జీవేశ్వగులకు కలయిక లేదని దృఢపరచిరి. విశిష్టాద్వైత కర్తయగు శ్రీరామనుజాచార్యులవారు భక్తిచే దేవుడు, జీవుడు కలియగలరని ప్రచారమును జేసిరి.

ఈ దినములలో మన దేశమందు మెహర్‌బాబా సత్యసాయి బాబా, పుట్టపర్తి సాయిబాబా మొదలగు వారిని దేవుళ్ళని పూజించు వారి సంఖ్య నానాటికి పెరిగిపోవుచున్నది. అద్వైత సిద్ధాంతాను సారముగ "దైవం మానుషరూపేణ" యను నారోక్తి ననుసరించి మానవులందరు దైవములే యనవనెను పశు, పక్షి, క్రిమికీటకాదులను, రాళ్ళనుకూడ దేవుడన్నను వారికి తప్పులేదు.

అంతమాత్రమే గాదు, అద్వైతులకు వ్యభిచారి, దొంగ, త్రాగుబోతు, తిట్టుబోతు, కొట్టువాడు, జూదరి, హంతకుడు, మోసగాడు మొదలగు దుర్మార్గులందరు దైవాంశ సంభూతులే యయ్యెదరు.

దేవుడున్నాడని నమ్ము ఆస్తిక జనసామాన్యములో నేడు మత సిద్ధాంతములకు ఆచరణకు వ్యత్యాసముండుటను బట్టి నాస్తికులు – నీతికి మూలము నాస్తికత్వమని చెప్పుచున్నారు. కాని వారిమాట సహేతుకము కాజాలదు.

"రాజకీయముగాని, మరేదిగాని, మతముతో సంబంధము లేనిదంతయు మలినమేన"ని గాంధీగారనిరి. జీవితమునకు నైతిక విలువను చేకూర్చునది మతమొక్కటే. "మతములేని మానవతావాదము సమగ్రముకాదు; మానవతకు సంపూర్ణతను ప్రసాదించునది మత మొక్కటేయని డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణయ్య నుడివిరి.

"నైతిక సూత్రములు మత విశ్వాసములపై ఆధారపడవలెను గాని, వాటికాళ్ళపై యవి విలువలేవని సుప్రసిద్ధ చరిత్రకారుడు ప్రొఫెసర్ టాయన్‌లీ వాక్యము.

స్వామీ వివేకానందుడిట్లనెను – "శీలమును పెంపొందించుటకు, మహితము, మంగళప్రదమునగు సమస్త కార్య సాధనకు, ఆత్మ శాంతికి, లోకశాంతికిగూడ మతానికిగల శక్తి అపరిమితము. రాజకీయ సంస్కరణనుగాని, సామ్యవాద ప్రచారమునుగాని, ప్రబోధ్ధరణకు సంబంధించిన ఏ కార్యమును తలపెట్టినా ముందు జరుగవలసినది ఆస్తిక ధర్మోజ్జృంభణము"

శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు ఎం.ఏ. "దేవుడు లేడు" యని యొక నాస్తిక గ్రంథమును వ్రాసిరి. పి. యస్. ఆచార్యులవారు "దేవుడు లేడా?" యని యొక్క పుస్తకమును వ్రాసిరి. అందు నాస్తిక పరిణామ వాద సిద్ధాంతములు ఖరడింపబడి దేవుడున్నాడని ఆచార్యులు గారిచే నిరూపింపబడెను.

దేవుడున్న యెడల ఆ దేవుడెవరు? యని ప్రశ్నించువారు గలరు. ప్రతి మతస్థుడు తన యిష్టదైవమే నిజదేవుడని భావించుట సహజము. వారు తమదే వాస్తవమగు దైవమతమని వాదింతురు. కావున సర్వజనుల యుపయోగార్థమై "దేవుడెవరు?" యనునీ గ్రంథమును నేను వ్రాసితిని. ప్రతి సత్యాన్వేషిసద్బుద్ధితో ఈ పుస్తకమును పరిశీలించిన యెడల సత్యము గ్రహింపగలరు.

మహాకవి కాళిదాసు హితోపదేశమేదనగా —

శ్లో॥ పురాణ మిత్యేవన సాధు సర్వం,
సచాపి కావ్యం, నవమిత్యవద్యం॥
సన్తః పరీక్ష్యాన్యతర ద్భజన్తే,
మూఢః పరప్రత్యయ నేయ బుద్ధిః॥

భావము :– ప్రాచీనమైన ప్రతిది మంచిదికాదు; నూతనమైన ప్రతిది విడువదగినదికాదు. సత్పురుషులు పరీక్షించి గ్రహించుదురు. మూఢులు యితరుల బుద్ధిమీద ఆధార పడుదురు.

— పండిత సి. హెచ్. ఫ్రాన్సిస్

# వి ష య సూ చి క

పేజి


1. దేవుడెవరు? దేవుడనగానేమి? 1
2. భగవంతుడనగా నేమి? 3
3. క్రీస్తే ఆ మార్గము 4
4. ప్రకృతి వేదము 6
5. జగత్తునకు కారణములెన్ని? 9
6. జీవన వికాసము (పరిణామ వాదము) 11
7. ప్రాకృత ద్రవ్య నియమము 12
8. మనో వేదము 15
9. లిఖిత వేదము 17
10. సృజించుటనగా నేమి? 18
11. ప్రపంచమునకు దేవుని వాక్కు ఉపాదాన కారణమా? 20
12. ప్రళయమున ప్రకృతికి చలనమెట్లు కలిగెను? 21
13. ఆదాము హవ్వలు సృజింపబడిరా? చేయబడిరా? 25
14. సత్యాన్వేషులారా? 26
15. దేవుడు మానవులకిచ్చిన గ్రంథమేది? 28
16. బైబిలులో అపరిశుద్ధుల గూర్చి వ్రాయబడనేల? 30
17. దేవుడు తన నామమున తెలియజేసెనా? 31
18. నేనే తప్ప వేరొక దేవుడు లేడని చెప్పుట అహంబావంకాదా? 32
19. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు దేవుళ్ళు కారా? 33
20 రామ, కృష్ణులు దైవావతారులు కారా? 36
21. దేవతలున్నారా? లేరా? 37
22. యేసుక్రీస్తు దేవుడా? దేవుని కుమారుడా? 38

23. యేసుక్రీస్తు ఏమి చేసెను? 39
24. గురువనగా నేమి? 40
25. క్రీస్తు జన్మించి 2000 సం॥ లేనా? 42
26. క్రీస్తు దేవుడా ప్రవక్తయా? 43
27. దయానందుడు అవతారమును గూర్చి ఏమనెను? 45
28. యేసుక్రీస్తుపై వివేకానందుని అభిప్రాయం 47
29. తన దైవత్వమును గూర్చి క్రీస్తు ప్రస్తావించెనా? 48
30. యేసుక్రీస్తు ఎందుకు అవతరించెను? 49
31. నరులందరు పాపులని హిందుమత గ్రంథాల్లో కలదా? 51
32. క్రీస్తు పాపులనెట్లు రక్షించును? 54
33. శ్రద్ధానంధ సరస్వతి స్వాములవారేమనిరి? 57
34. గౌతమ బుద్ధుడు దేవుడా? బౌద్ధమత సారాంశమేమి? 60
35. దైవత్రిత్వము మనకర్థమగునా? 63
36. దేవుడున్న యెడల మనకెందుకు కనబడుటలేదు? 65
37. ఎవరైనా దేవుని చూచిరా? దేవుని మాట వినిరా? 66
38. క్రీస్తుని రక్షకుడని అంగీకరింపక ముక్తి పొందలేమా! 71




# దేవుడెవరు?

"ఈనాడు ప్రపంచమునకు సాంఘిక, రాజకీయ, ఆర్థికాది సంస్కరణలకంటె ఆధ్యాత్మిక పునరుజ్జీవమే ఎక్కువ అవసరముగా కన్పించుచున్నది. నాగరికత నవ సమాజ సముద్ధరణకు క్రొత్తశక్తి అవసరమగు సందర్భములలో యిలాటి ఉద్యమములు సహజముగా బయలుదేరుటకద్దు. ప్రపంచమును కొద్దిసేపటిలో స్వాహాచేయగల మారణాస్త్రములను సృష్టించుకున్న నేటి శాస్త్రవిజ్ఞానము 'పాపములకు మరణమే ప్రతిఫలము' అనిన బైబిలులోని (రోమా 6 : 23) మాటను స్ఫురింపజేయుచున్నది" అని డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణయ్యగారు 'ధర్మోద్ధరణ'యను గ్రంథములోని మొదటి పుటలో వ్రాసిరి

ఆధ్యాత్మిక పునరుజ్జీవమునకు కావలసినది దైవచింతన, అయ్యది లోపించిన యీ దినములలో దేవుడున్నాడా? ఆ దేవుడెవడు? దేవుడున్నచో బాధలేల? అని యనేకులు ప్రశ్నించుచున్నారు.

నేటి మానవ సమాజమును త్రివిధములుగా విభజింపవచ్చును — 1 ఆస్తికులు, 2. నాస్తికులు, 3. మానవతావాదులు. ఆస్తికులనగా దేవుడున్నాడని నమ్మువారు. నాస్తికులనగా-దేవుడు లేడని చెప్పువారు: మానవతా వాదులనగా దేవుడున్నాడో! లేడో! యని తలంచువారు.

ప్రపంచమందలి ఆస్తికులు ఏదోయొక మతమునకు జెంది యున్నారు. మత స్థాపకులందరు దేవుడొక్కడేయని ఒప్పుకొనెదరు. అంతమాత్రమేగాదు; వారు దేవుడున్నాడని వాదింతురు.

"బౌద్ధమతములో – గ్రీకు తాత్వికులైన ప్లేటో, అరిస్టాటిలు ప్రవచనాలలో కూడ ఇట్టి తార్కాణాలు కనిపిస్తవి. 13వ శతాబ్దపు నైతిక తత్వవేత్త సెంట్ థామస్ ఎక్వినాస్ తెల్పిన తార్కాణ పంచకం ఉన్నది. 18వ, 19వ శతాబ్దముల తత్వశాస్త్ర పండితులలో కాంట్ మానవుని అంతర్బుద్ధిని బట్టి – హేగెల్ విజ్ఞానాన్ని బట్టి ఆస్తికతను నిరూపిస్తారు మతమనేది మన సత్యజిజ్ఞాసను తృప్తి పరచేదిగా వుండాలి భగవంతుడే సత్యము. అతడు సత్యస్వరూపుడు. మహాత్మాగాంధీ ఇంకొక అడుగు ముందుకు వేశాడు. భగవంతుడే సత్యము అనుటకంటె, సత్యమే భగవంతుడనుట సమంజసము అన్నాడు 'సత్యం బ్రహ్మ' తపోబ్రహ్మః' అనే ఉపనిషత్ సూక్తికిది చక్కని వివరణ అవుతుంది. నిర్మలము, నిర్వికల్పము నైన భావములో దైవత్వమున్నది....

ప్రతివ్యక్తి సత్యాన్వేషణకు పూనుకొని స్వతంత్రంగా ఆలోచించాలి; తెలిసికోవాలి, అందుకే యేసుక్రీస్తు అంటాడు. భగవంతుని తెలిసికొని ప్రేమించు; అని అభిప్రాయాత్మకమైన ప్రేమకాదు; జ్ఞానాత్మకమైన ప్రేమ చూపాలి – అని అయన భావన, ఆదేశం."

(ధర్మోద్ధరణ 35వ పుటలో)

## దేవుడనగానేమి ?

### దేవుడనగా – గొప్పవాడు.

"దివుక్రీడా విజగీషా వ్యవహార ద్యుతిస్తుతి మోదమద స్వప్న కాంతి గతిషు" ఈ ధాతువునుండి 'దేవ' శబ్దము సిద్ధమగుచున్నది. (క్రీడా) శుద్ధమగు జగత్తును గ్రీడింప జేయువాడును, (విజిగీషా, ధార్మికులు జయింపవలయునను నిచ్ఛగలవాడును, (వ్యవహార) అన్ని ప్రయత్నములకు సాధనోప సాధనముల నిచ్చువాడును. (ద్యుతి) స్వయం

ప్రకాశ స్వరూపుడును అన్నిటికి ప్రకాశకుడును, (స్తుతి) ప్రశంసకు యోగ్యుడును, (మోద) తాను ఆనంద స్వరూపుడై యితరులకు (మద) మదోన్మత్తులను తాడించువాడును, (స్వప్న) అందరి శయనార్థము రాత్రిని, బలయమును జేయువాడును, (కాంతి) కోరదగినవాడును, (గతి) జ్ఞానస్వరూపుడనగుటచే పరమేశ్వరునకు 'దేవుడు' అని పేరు. (మరియు) "యో దివ్యతి క్రీడతి సదేవః" అనగా తన సహజ స్వభావముచే క్రీడవోలె సమస్త జగత్తును జేయువాడు; (లేక) సమస్తక్రీడలకు నాధారమగువాడు దేవుండు. (విజిగీషతే సదేవః) అందరిని జయించువాడు: తానజేయుడు; అనగా – ఆయన నెవరును జయింపలేరు.

(సత్యార్థప్రకాశము 21వ పుట)

## భగవంతుడనగానేమి ?

"భజ సేవాయామ్" ఈ ధాతువునుండి 'భగ' శబ్దమును, దీనితో 'మతుప్' కలిసి 'భగవాన్' శబ్దమును ఏర్పడుచున్నవి. (భగః సకలైశ్వర్యం సేవనం వావిద్యతే యస్యస భగవాన్) సమగ్రైశ్వర్యయుక్తుడును భజించుటకు యోగ్యుడును అగుటవలన ఈశ్వరునకు భగవంతుడని పేరు." (31వ పుట)

భగవంతునికనేక నామములు కలవు. అవన్నియు ఆయన గుణగణములను చాటుచుండును. వాటన్నింటిని ఇచట వివరించుటకు సమయము లేనందున వ్రాయలేదు. ఈ విషయమును బాగుగా తెలిసికొనగో వారు 'సత్యార్థ గ్రంథ ప్రకాశమందలి ప్రథమసముల్లాసమునుగాని 'గురుబాల గ్రంథ ప్రబోధిక' యను నిఘంటువునుగాని చదువవలెను. అందు శబ్దములకు యుత్పత్తియర్థములు వివరింపబడినవి.

## మతమనగానేమి?

'మత్యుద్భవః మతః' మతినుండి పుట్టినదే మతము. 'లోకో భిన్న మనః' లోకులు భిన్నమనస్కులగుటచే భిన్నమతములు కలిగి యున్నారు. శ్రీ రామకృష్ణపరమహంస నుడివినటుల 'యతః మనః తతః పథః' ఎట్టిమనమున కట్టి మతము మార్గముగా గోచరించును, మతమనగా ఇచ్ఛ (లేక) మనస్తత్వము అని యర్థము.

దేవుడు లేడని చెప్పు నాస్తికులు నాస్తిక మతమునకు జెంది యున్నారు. మతమును నల్లమందుగా వర్ణించిన కారల్‌మార్క్సు కూడ 'కమ్యూనిజమ్' అను దానిని స్థాపించిరి. ఇట్లే లెనినిజమ్, హిట్లరిజమ్, బుద్ధిజమ్, హిందూయిజమ్ మొదలయినవి. అయితే క్రిష్టియానిటీ మాత్రము క్రిష్టియనిజమ్ అని చెప్పరు. కనుక క్రైస్తవ్యము తదితర మతములకు భిన్నముగా నున్నది. వాస్తవమునకయ్యది. మార్గమై యున్నది.

(అ. కార్యములు 9:2 ; 16 : 17)

## క్రీస్తే ఆ మార్గము (యోహాను 14 : 16)

ఒకప్పుడు కీ॥ శే॥ డాక్టర్ అంబేద్కర్‌గారు ఇట్లనిరి - "గౌతమ బుద్ధుని అనుసరించువారు బౌద్ధులు, మహమ్మదు అనుయాయులు మహమ్మదీయులు, క్రీస్తును విశ్వసించువారు క్రైస్తవులు; అయితే హిందువులనగా నెవరు ?" హిందూ మత గ్రంథములు అనేకములు - వేదములు. బ్రాహ్మణములు, అరణ్యకములు, ఉపనిషత్తులు, పురాణములు, ఇతిహాసములు, దర్శనములు. భగవద్గీత మొదలైనవి. కావున "శ్రుతియశ్చ భిన్నాః, స్మృతయశ్చభినాః, మహర్షీణాంమతయశ్చ

భిన్నాః" అను నార్యోక్తి ననుసరించి శ్రుతులు, స్మృతులు భిన్నములై యున్నవి; (గనుక) మహర్షుల యొక్క మతములు కూడ వేరై యున్నవి.

హిందువులందరు ఒకే మతమునకు చెందియున్నారని ఎట్లు చెప్పగలము? వైదికులు, శైవులు; శాక్తేయులు మీమాంసకులు, అద్వైతులు, ద్వైతులు, విశిష్టాద్వైతులు, ఆర్యసామాజికులు, బ్రహ్మసామాజికులు. దివ్యజ్ఞాన సమాజమువారు మొదలగువారనేకులు, వారి మూల సిద్ధాంతములు మత గ్రంధములు ఒకదానితో నొకటి భేధించుచున్నవి.

"హిందూ" అను శబ్దము హైందవమత ప్రాచీన గ్రంథములలో కానరాదు అది దేశపరమేగాని మతమునకు సంబంధించినది కాదని పండితుల యభిప్రాయము. సింధూనది ప్రాంతవాసులే పారసీకులచే హిందువులని పిలువబడిరని చరిత్రకారులు చెప్పుదురు

గుంటూరు జిల్లాలోని చీరాల పటణమందు సంస్కృతీ సంఘమువాలో క్రీస్తుశకము 195 వ సంవత్సరము మార్చినెల 5వ తేదీన ఏర్పాటుచేసిన సభయందు "మతము – ధర్మము" అను యంశముపై నుపన్యసించుచు ఆర్యసమాజ ప్రముఖులలో నొకరగు పండిత గోపదేవ్‌గారు - "పారసీకులచే ద్వేషమువలన దొంగ (లేక) నల్లనివాడు యను అర్థమునిచ్చు తప్పుడు పేరుగా 'హిందు' అను నామముకల్పింపబడెను; కాని, 'ఆర్యుడు' అను పేరు ఆర్యులకు తగిన నామమని తెలియజేసిరి." (ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ది 16-3-63)

కావున మన దేశమును హిందూదేశమనుట కంటె ఆర్యావర్తమనియు, భారతదేశమనియు పిలుచుట యుక్తమై యున్నది.

మతము మానవ కల్పితము గనుక ప్రపంచములో ఆయా మతములు ప్రచారములో నున్నవి. ఆయా మతగ్రంథములు ఆయా మతస్థులకు ప్రమాణములు. కనుక తన మతమే అన్ని మతముల కంటె మిన్నయని ప్రతివాడు తలంచుట సహజము. పూర్వకాలమందు జరిగిన మత యుద్ధములకును ఆధునిక కాలములో జరుగుచున్న మత కలహములకును మత ద్వేషము కారణమని చెప్పుటలో తప్పులేదు.

## దేవుడున్నాడా ?

"మానవుని ఆత్మ కంటికి కనిపించకపోయినను హేతువాదము మూలముగ దాని ఉనికిని కనిపెట్టవచ్చును. అదే విధముగా భగవంతుని ఉనికిని కనిపెట్టవచ్చును. ప్రకృతి యందలి క్రమమును గమనించి నచో దానికి కర్త యొకడుండవలెనని తెలుచున్నది. ఆ కారకుడే దేవుడు.....ఒకప్పుడు "కిర్చ్నరీ" అను జ్యోతిశ్శాస్త్రజ్ఞుడు ఒక భూగోళమును తయారుచేసి తన గదియందుంచెను. నాస్తికుడైన అతని స్నేహితుడు వచ్చి ఆ భూగోళమును చూచి సంతసించి దాని నెవరు చేసిరని అడిగెను. అందుకు కిర్చ్నర్ దానంతట అదే వచ్చినదనెను. అందుకు ఆ స్నేహితుడు నవ్వి దానంతట అది యెట్లు రాగలదనెను? అందుకా శాస్త్రజ్ఞుడు యీ గోళము దానంతటది వచ్చినదన్న నీవు నమ్మజాలవు. అయినను ఈ బ్రహ్మాండమైన ప్రపంచము దానంతట అదే వచ్చినదని నీవు నమ్ముచున్నావు ఇది యేటిన్యాయము?"

## 1. ప్రకృతి వేదము

"ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచురించుచున్నది. పగటికి పగలు బోధ చేయు చున్నది రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది. వాటికి భాషలేదు;

మాటలు లేవు; వాటి స్వరము వినబడదు; వాటి కొలనూలు భూమి యందంతట వ్యాపించి యున్నది; లోక దిగంతముల వరకు వాటి ప్రకటనలు బయలు వెళ్ళుచున్నవి." కీర్తన 19:4

"అయినను మృగములను విచారించుము, అవి నీకు బోధించును; ఆకాశ పక్షులను విచారించుము, అవి నీకు తెలియజేయును; భూమిని గూర్చి ధ్యానించిన యెడల అది నీకు బోధించును; సముద్రములోని చేపలును నీకు దాని వివరించును, వీటన్నిటినిబట్టి యోచించుకొనిన యెడల యెహోవా హస్తము వీటిని కలుగజేసెనని తెలిసికొనలేని వాడెవడు?" యోబు గ్రంథము 12:7-9

"దేవుని గూర్చి తెలియ శక్యమైనదేదో అది వారి మధ్య విశదమై యున్నది; దేవుడు అది వారికి విశదపరచెను. ఆయన అదృశ్య లక్షణములు, అనగా—ఆయన నిత్య శక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నది గనుక వారు నిరుత్తరులై యున్నారు. మరియు వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమ పరచలేదు. కృతజ్ఞతా స్తుతులు చెల్లింపనులేదు; గాని, తమ వాదముల యందు వ్యర్థులైరి. వారి అవివేక హృదయము అంధకారమయమాయెను; తాము జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి" రోమా 1:19-22.

సూర్యచంద్ర నక్షత్రాదులను, అవి అనుసరించు క్రమమును గమనించినచో సృష్టికర్త గలడని గ్రహింపగలము. "అయినను మానవుని సృష్టి విధానమును గమనించిన ఎక్కువ ఆశ్చర్యమును కలిగించును: స్త్రీ గర్భములోని స్త్రీ బీజముతో పురుషుని జీవాణువు కలియగానే స్త్రీ గర్భమందు విచిత్రమైన సంఘటన ఏర్పడుచున్నది తల్లి గర్భములోని రక్తము నుండి ఎముకలు, కండరములు, దంత

ములు, నరములు చర్మము, నెంౘుకలు ఏర్పడుచున్నవి. ఇంకా ఆ తల్లి గర్భములో, ఆ చీకటి గదిలో, ఎప్పుడును వెలుతురుగాని, రంగుగాని చొరనటువంటి ఆ స్థలములో నాళములు కొన్ని ఏర్పడి తరువాత వెలుతురును, రంగును చూచుట ఎట్లు జరుగు చున్నది?"
(వేదాంతము ౹వ పుట కూర్పు రెపరెండు, యు. చిన్నప్ప స్వామి)

ఆస్తికులు క్రమ వికాశమున స్వీకరించెదరు. సృష్టి స్థితిలయములకు కర్త యొకడుండి నిత్యమైన జీవుల యుద్ధరణకై క్షేత్రమును కల్పించిన సహాయ భూతుడగుచున్నాడని చెప్పెదరు ఆయనే దేవుడందురు. ప్రతి వస్తువునకు నిర్మాణకుడున్న రీతి ప్రపంచ నిర్మాత యగు భగవంతుడున్నాడని ఆస్తికుల సిద్ధాంతము. కారణములేని కార్య మెద్దియును కలుగ జాలదుగదా?

అయితే నాస్తికులు పై సూత్రమే దేవునికి కూడా ఎందుకు వర్తించదు? అ దేవుడికి కూడా కారణము చూపించవలెను గదా? యని ప్రశ్నింతురు.

"ఏదైనొక కార్యము నుండి రెండవ కార్యము పుట్టిన పుట్టవచ్చును అ నూతన కార్యమున కది కారణము కావచ్చును. అంత మాత్రముచేత మొదటిదాని కార్యత్వము నశించి సదా కారణరూపముగా నుండదని గ్రహించ వలయును. ఒక మొద్దు యొక్క కార్యము బల్ల కావచ్చును. అ బల్ల బీరువాకు కార్యముగా మారవచ్చును. అంత మాత్రముచేత కారణము లేకుండ కార్యమగునని భావించుట సత్య సిద్ధాంతము కాజాలదు ఒకే వస్తువు కార్య కారణములు అనగా, కార్య రూపముగానున్న దానికి కారణమదియే కాజాలదు కారణమన కార్యమునకు ముందుండునది మూలకారణమునకు కారణముండనేరదు. సూర్యుని చూపించుటకు కాగడా కావలసి యుండునా? రూపగ్రహియగు

కన్నును చూచుకొనుటకు మనము వేఱొక కన్ను కావలయునని యనుచున్నామా? కావున తర్కమునననుసరించి కార్య కారణ భావములతో భగవంతుడు నిర్ణయింప బడుచున్నాడు" అని శ్రీమాన్ పి.యస్. ఆచార్యగారు "దేవుడు లేడా?" అను గ్రంథములో వ్రాసిరి. (312వ పుట)

## ప్రశ్న : జకత్తునకు కారణములెన్ని ?

ఉత్తరము :- మూఁడు ఒకటి నిమిత్తము, రెండవది యుపాదానము; మూడవది సాధారణము. తాను చేయుటచే నేదేని యగుటయు తాను చేయకున్న కాకుండుటయు, తాను స్వయముగ మారక మరియొక విధముగ చేయుటయు నిమిత్తకారణ లక్షణములు. కనుక పరమాత్మ నిమిత్త కారకుడు.

రెండవది యుపాదానకారణము. తానులేదేని యేదియు కాకుండుటయు తానే అవస్థాంతరముగా మారునదియు ఉపాదాన కారణము బడును. ఇదియే మూలప్రకృతి మూడవది సాధారణ కారణము. చేయుటయందు సాధన భూతమయి సాధారణ నిమిత్తమయినది సాధారణ కారణము.

నిమిత్తాకారణము రెండు విధములు :-

ఒకటి :- కారణముచేత సమస్త సృష్టిని రచించుచు, ధరించుచు, ప్రళయము చేయుచు అన్నిటిని వ్యవస్థయందుంచునది ముఖ్య నిమిత్త కారణము; అది పరమాత్మ.

2)

రెండవది :– పరమాత్ముని సృష్టి యందలి పదార్థములను తీసుకొని అనేకవిధ కార్యాంతరములను జేయునది సాధారణ నిమిత్త కారణము, అది జీవుడు.

సమస్త జగత్తును జేయుటకు సామగ్రియగు పరమాణువులు ఉపాదాన కారణము. అది జడమగుట చేతనంతట తానే మారజాలదు. కాని, యితరులు మార్చిన మారును. అనగా – అవస్థాంతరమును బొందును............

ఏదేని వస్తువును చేయుటకు ఉపయోగించు సాధనములగు జ్ఞానము - దర్శనము - బలము - చేతులు - మొదలగు నానాప్రకారములు సాధారణ కారణములు. ఎట్లనగా–కుండను చేయుటయందు కుమ్మరివాడు నిమిత్త కారణము; మన్ను ఉపాదాన కారణము: దండ చక్రాదులు సామాన్య కారణములు. ఈ మూడు కారణములు లేక యే వస్తువును గాఁజాలదు: ఏ వస్తువును చెడఁజాలదు."

(సత్యార్థప్రకాశము. 276వ పుట)

పై కారణములను బట్టి సృష్టి జరిగెను గనుక ప్రకృతి వేదముచే పరమాత్మ యున్నాడని గ్రహించ గలిగితిమి. సర్వ సృష్టికి కర్తయగు దేవుడు ఎంతో బుద్ధి, జ్ఞానము, శక్తి, తెలివిగలిగి యుండవలెనని చెప్ప గలము.

"భూమి, సూర్య చంద్ర నక్షత్రములు, ఋతువులు మొదలైనవి భగవంతుని అస్తిత్వమును నిరూపించుచున్నవని ప్లేటో నుడివెను. 'భగవంతుడు సర్వసృష్టికి కారకుడును, మూలాధారమును సత్యము సకల మానవులు విశ్వసించు సత్యమైయున్నద"ని అరిస్టాటిల్ చెప్పి యున్నాడు.

# జీవన వికాసము (లేక) పరిణామ వాదము

"లోకములు, నక్షత్రములు, గ్రహ, ఉపగ్రహాదు లేర్పడి ప్రాణాలు నివసించుటకు యోగ్యమైన పిమ్మట నీ పృధివిపైకి జీవ మెచటనుండి వచ్చెను? ఎట్లు ప్రారంభ మయ్యెను? తదనంతరమది తన ప్రారంభకావస్థనుండి మానవుని వఱకెట్లు పరిణామ మొందెను? అను ప్రశ్నలు జీవన వికాసమున జనించుచున్నవి

ఈ ప్రశ్నలపై వైజ్ఞానికులనేకులు అనేక విధముల చర్చించి తలకొక సమాధాన మొసగిరి. కాని జీవన వికాస సంబంధమున "చార్లెస్ డార్విన్" పేరు శిరోభూతమై యుండెను. ఆయన "ప్రాకృతిక యెన్నిక నియమము" (Law of Natural Selection) యొక్క అధారముతో వికాస (పరిణామ) వాదము (Doctrince of Evolu) tion) ను స్థాపించి తదనుసారము ప్రపంచముయొక్క సమస్త జీవ జగత్తును ఒక ప్రారంభికావస్థనుండి క్రమముగా మానవుని వఱకు పరిణామ మొందెననియు ఈ పరిణామముకూడ జీవ జగత్తునకు సంబంధించిన యొక్క నిశ్చిత నియమములు (Biological Laws) ననుసరించి జరుగుచుండెనేగాని, యీ విధముగా భిన్న భిన్న ప్రాణుల నుత్పత్తి చేయుటకేదోయొక ఆత్మశక్తి అవసరము లేదనియు నిరూపించెను.

కాని, అసలీ 'జీవ' మెచ్చటనుండి వచ్చెను? అను ప్రశ్న అటులే యుండిపోయెను. ఈ ప్రశ్నపై టెండల్ హక్స్లే, హైగల్ మున్నగువారనేక కల్పనలు చేసిరి. వాటిని బట్టి ప్రాణ శరీరమున జీవమునకాధార భూతమైన మూలతత్వము ప్రొటోప్లాజమ్ (Proto Plasm) కలలరసము కొన్ని ప్రాకృత తత్వములయొక్క మిశ్రమము

వలన నేర్పడెను. కాని యా ప్రాకృత తత్వములెట్లు, ఎంతెంత కలి యుటవలన వాని జీవముత్పన్న మగుచున్నదని నీ విషయమును వైజ్ఞానికులు చెప్పజాలకుండిరి...

## ప్రాకృత ద్రవ్యనియమము

## LAW OF SUBSTANCE

ప్రకృతి దానియందు జరుగుగతి. ఈ రెండును సదాస్థిరము గా నుండెడు సత్యములు. (Conservation of Energy and mater) ఈ మౌలిక నియమముల వలననే సృష్టి కార్యక్రమమంతయు సాగి పోవుచున్నది. అనగా, 'నెబ్యులా' (Nebula) జగతునకుపాదాన కారణా (మూలతత్వా) వస్థనుండి అత్యుచ్చ సభ్యతా పూర్ణమానవుని మస్తిష్కము వఱకు పరిణమ మొందుటకై యీ మూలత్వము వినా మరియొక చేతనాత్మ శక్తితో నవసరము లేదు.

## ప్రాకృతిక వికాస సమీక్ష

ప్రారంభపు మూలావస్థనుండి నిరంతరము గతి జరుగుట వలన ఈ జగత్తు ఏర్పడెననుట సత్యమే కావచ్చును. కాని అల్ఫ్రెడ్, రసెల్, వైలెస్. ఆలివర్‌లాజ్ వంటి వైజ్ఞానికులీ విధముగా స్పష్ట పరచు చుండిరి—

1. ఈ వికాస (పరిణామ)మును మొదట "ప్రేరేపించుట"కై యేదోయొక చేతనాత్మకశక్తి తప్పక యుండి తీరవలయును.

2. ఇటులనే యీ పరిణామ విధిని అథవా వానికాధార భూత ప్రాకృతిక నియమములను నియమిత మొనర్చుటకు, ధారణ చేయుటకు, తెలిసికొన గలిగెడి దొక చేదన్మాసత్తా యుండవలయును.

వె నట్టి యత్నమే నిరంతరము జరుగుచుండెడి వికాస (పరిణామ) మును తుదవరకు చేర్చగలుగుచున్నది. అనగా, ప్రకృతి జగత్తునందు ప్రాకృతిక నియమములు పనిచేయుచున్నప్పటికిని వానితో బాటుగనే ఆయా ప్రాకృతిక నియమముల నియంత్రిత పరచెడిదియు, ధరించునదియు నొక చేతనాశక్తి (Controller and Sustainer of the Laws of Nature) యుండెను. ఈ 'చేతనా శక్తియేగాక ప్రాకృతిక వికాసము అథవా సృష్టికర్తృత్వమునకు చేతనాత్మ దేవుడు కూడ నవసరమై యుండెను.

ఆర్ కాండర్ డి. డి. (R. Conder, D. D) గారు డార్విన్ వాదమును విమర్శించుచు నిట్లు వ్రాసిరి—

"పశువే మానవుడుగా పరిణమించెననుట భ్రాంతిమూలకమే గాని. ప్రమాణ ప్రమితమగు సిద్ధాంతము మాత్రము కాజాలదు. స్వాభావిక స్పర్ధా ప్రవృత్తులే పరిణామమునకు మూలకారణములని తలచుచో చిన్న చిన్న మొక్కలు ప్రాతకోటలలో, సముద్ర తటాకములలో నొంటరిగా మొలచు చున్నవిగదా? అక్కడ వానికి స్పర్ధ యెవరితో నని యూహింప వలసి యుండును? మత్స్యమునుండి మిగతా ప్రాణులు వికాస మొందియుండునేని నేటి మత్స్య సంతానమున మార్పు మనకు గోచరించుటలేదెందులకు? హోవరు ప్లేటో, డేవిడ్, పౌలు, షేక్స్పియర్ మున్నగు విద్వాంసుల కాదిపతి చేప ఎట్లు కాగలుగును.

సృష్టికర్తను అంగీకరించు బుద్ధిమంతులెవరును, ఈ వనస్పతులు యీ పశువుల యుపజాతులును శూన్యమునుండి ప్రాదుర్భావమైనవని విశ్వసించజాలరు. జల్లి గ్రుడ్డునుండి పిట్టను పిట్టించి చూపునపుడే పరిణామ వారము స్వీకారయోగ్యము కాగలదు. నేటి జంతుజాలము

నుండి క్రొత్తజాతులు పరిణమించుటను జూపలేకున్నామని – అట్టి పరిణామము ననుమానించుటకు వీలగు ఉదాహరణములనైనను చూపు డని కేందరుగారు భుజాస్ఫాలన మొనర్చి యడిగిరి."

(దేవుడు లేడా, పరిచయము 4-8, 4-6 పుటలలో)

పూర్వకాలమునుండియు పుట్టిన తరువాత మార్పు జెందుచున్న తోకకప్పలు, సీతాకోక చిలుకలు, తుమ్మెద మొదలగునవి ఇప్పటికిని ఇటులే పరిణామ మొందుచు మున్ముందు నూతన జీవులుగా మారుట లేదు. కనుక వీటినాధారముగా తీసుకొని జీవుల పరిణామ వాదమును స్వీకరింప జాలము.

క్రీ శ. 1914వ సంవత్సరములో బ్రౌనింగ్ భవనమున గొప్ప గొప్ప విజ్ఞాన వేత్తలయిన ఏడుగురు పండితులాహ్వానించబడి ఏడు రోజులు వాద ప్రతివాదములు చేసిరి. ఈ ఏడుగురి యొక్క అభిప్రాయములను (Science and Religion) "విజ్ఞానము – ధర్మము" అను గ్రంథరూపముగా నచ్చొంతించిరి. వారెవరనగా – 1) సర్. ఓలివర్ జోస్ ఫ్లాజ్. 2) ప్రొఫె జాన్. ఎంబోజ్ ప్లెమిగ్. 3) ప్రొఫె డబ్ల్యూబి – బాటమరీ, 4) ప్రొ. ఎడ్వర్డుహాల్, 5) జాన్. ఎలన్. హాకర్, 6) ప్రొ. జర్మను సిమ్బ్రెబుడ్ హెడ్, 7) ప్రొ. సిల్. వేస్ – ఫిలిప్పథామస్సు వీరి బిరుదులు అనేకములు. ఈ ఏడుగురు విద్వాంసులిపుడు ప్రసిద్ధి విజ్ఞావేత్తలనబడుచున్నారు వీరితో బాటు, డాక్టరు వైజమన్, న్యూటన్, ఐన్‌స్టీన్ మొదలగు ఆస్తిక వాదులగు విజ్ఞానవేత్తలు దేవుడున్నాడనియే నమ్మిరి.

గ్రంథ విస్తరణ భీతిచే విజ్ఞానవేత్తలగు ఆస్తికులు పరిణామ వాదమును ఖండించుమా వ్రాసిన వ్రాతలను నేనీ చిన్న పుస్తకమందు వ్రాయలేదు.

## 2. మనోవేదము

ప్రతి కార్యమునందు మనస్సాక్షి మనలను ఇది మంచిది – యిది చెడ్డది. ఈ కార్యము చేయదగును; యీ కార్యము చేయదగదు అని హెచ్చరించుచుండును, ఈ మనస్సాక్షివలననే మంచి పనులను చేసినపుడు ఆనందమును, మనశ్శాంతిని అనుభవించెదము. చెడు పనులను జేసినపుడు ఆందోళనమునకును, విచారమునకును గురియయ్యెదము. అయినను మనము స్వతంత్రులము గావున మనస్సాక్షి చెప్పినట్లు వినవచ్చును లేక దానికి వ్యతిరేకముగ నడువవచ్చును......దుర్మార్గులనేకులు మంచి స్థితిలో నుండుటను, మంచివారనేకులు దరిద్రావస్థలో నుండుటను పలుసారులు మనము చూచుచునే యున్నాము. ప్రకృతి గాని, ప్రభుత్వముగాని చెడ్డవారి నందరిని శిక్షించి, మంచివారినందరికి బహూకరించుటలేదు, కావుననే ప్రజలు మంచి చెడ్డలను విచారించి ఈ లోకములో గాని, మరులోకములోగాని. వారికి శిక్షయో బహుమనియో నిచ్చు పరమాత్ముడొకడు లేకపోలేదని మనము తరచుగా ననుకొనుచుందుము, ఏనాటికైనను సత్యము జయించక పోదనియు, అధర్మము అడుగంటక పోదనియు అనుకొనుచుందుము. మనమీ తలంపులెంతయు సమంజసమైనవే......

స్వేచ్ఛాజీవులమైన మనకు యీ అంతరాత్మ బోధింపనేల? ప్రతిసారి అదిచేయుము, ఇది చేయవద్దు అని హెచ్చరించుట దేనికి? కావున ఈ మనస్సాక్షిని మనలో నిలిపిన అంతర్యామి యొకడుండని పక్షమున, ఈ మనస్సాక్షి ప్రకారము మనలనొకనాడు విచారణ జరుపు న్యాయమూర్తి యొకడుండని పక్షమున ఈ మనస్సాక్షి నిష్ప్రయోజనముగా మనలో పనిచేయుచున్నదన వలయు; కాని, అట్లు జరుగుటకు వీలులేదు ఆ న్యాయమూర్తియే భగవంతుడు." (వేదాంతము 4వ పుట)

"దేవునికి పక్షపాతములేదు. ధర్మశాస్త్రము లేక పాపము చేయువారందరు ధర్మశాస్త్రము లేకయే నశించెదరు; ధర్మశాస్త్రము కలిగినవారై పాపము చేసినవారందరు ధర్మశాస్త్రానుసారముగా తీర్పు నొందుదురు ......ధర్మశాస్త్రము లేని అన్య జనులు స్వాభావికముగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను చేసిన యెడల వారు ధర్మశాస్త్రము లేనివారైనను, తమకు తామే ధర్మశాస్త్రమైనట్లున్నారు. అట్టి వారి మనస్సాక్షికూడ సాక్ష్యమిచ్చుచుండగను, వారి తలంపులు ఒక దాని మీద ఒకటి తప్పు మోపుచు లేక తప్పులేదని చెప్పుచుండగను, ధర్మ శాస్త్రసారము తమ హృదయములందు వ్రాయబడినట్టు చూపుచున్నారు. దేవుడు నా సువార్త ప్రకారము యేసుక్రీస్తు ద్వారా మనుష్యుల రహస్యములను విమర్శించు దినమందు ఈలాగు జరుగును." అని పరిశుద్ధుడగు పౌలు భక్తుడు వ్రాసిరి. రోమా 2:12-16.

అన్ని దేశములందు దేవుని ఉనికిని మానవజాతి ఒప్పుకొనుచున్నది ఈ విషయము వాస్తవమై యుండగా ప్రపంచములోని ప్రజలందరు పొరబడిరని చెప్పగలమా? అట్లు చెప్పిన మన శాస్త్రముల గతియేమి? కావున ప్రజల నమ్మకమున కాధారమగువాడును, సత్య స్వరూపుడు నగు భగవంతుడుండి యుండవలయును.

"పురాతన చరిత్రకారులు హెరోడోటస్, ప్లూటాస్ మొదలైన వారును. అరిస్టాటల్. ప్లేటో, సిసిరో, సెనేకా మొదలగు తత్వ శాస్త్రజ్ఞులును భగవంతుని అస్థిత్వమునకు సాక్ష్యమిచ్చి యున్నారు. "ప్రపంచమునంత తిరిగి చూడుము చట్టములు సాహిత్యము, నాణ్యములు లేని పట్టనములగుపడ వచ్చునుగాని, దేవాలయములు-అర్చనలు లేని పట్టణము అగుపడదు" అని ప్లూటో వ్రాసియున్నారు."

(వేదాంతము 6వ పుట)

## 3. లిఖిత వేదము

ఇంతకు పూర్వము మనము ప్రకృతి వేదము మనో వేదముల ద్వారా దేవుడున్నాడని తెలిసికొంటిమి. ఇక లేఖనములను పరిశీలింతము

ప్రశ్న:— ఈ లోకమును దేవుడు దేనినుండి సృజించెను? తన నుండియా? వేరొక పదార్థమునుండియా?

జవాబు:— ఈ జగత్తును వేరొక పదార్థమగు మూల ప్రకృతి నుండి దేవుడు సృజించెను. కావున దీనికి నిమిత్తకారణము పరమాత్మ; ఉపాదాన కారణము ప్రకృతి. బైబిలులో దేవుడు తన ప్రవక్త ద్వారా యిటులనెను— 'అయ్యో, మీరెంత మూర్ఖులు? కుమ్మరికిని మంటికిని భేదము లేదని యెంచదగునా?" యెషయా 29:16. దేవుడు మాయా స్వరూపుడు కాడు; కావున ఆది శంకరాచార్యుని అద్వైతమునకు మూలాధారమగు మాయావాదము చెల్లదు. యెషయా 45:19.

ప్రశ్న:— మూలప్రకృతిని దేవుడు సృజింపలేదా?
జవాబు:— సృజింపలేదు. అయ్యది యనాది; యతి సూక్ష్మము.

ప్రశ్న:— దేనికి అనాది యందురు?
జవాబు— దేనికాది లేదో యది అనాది.

ప్రశ్న:— ఇందులకు ప్రమాణమేమి?
జవాబు:— "అనాదిగానున్న ఆకాశాకాశ వాహనమెక్కు వానిని కీర్తించుడి." కీర్తన 68:33. ఆకాశాకాశ మనగా, ఆకాశము యొక్క ఆకాశమని యర్థము.

ప్రశ్న:— ఆకాశములెన్ని?

జవాబు :- అనేక యాకాశములు గలవు. చూడుడు- "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి; అంతరిక్షము ఆయన పనిని ప్రచురించుచున్నది " కీర్తన 19.

ప్రశ్న :- "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను." ఆదికాండము 1:1. అని బైబిలులో వ్రాయబడి యుండగా మొదట దేవుడు భూమిని సృజించెనా? ఆకాశమునా?

జవాబు :- ఆకాశమ్మును, ఎందుకనగా ఆకాశము లేకుండ యేపదార్థము నిలువజాలదు. తెలుగు బైబిలులో సమాస సౌలభ్యమునకై "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను." యని వ్రాయబడెను; కాని, ఆదియందు దేవుడు ఆకాశమును, భూమిని సృజించెనని ఆదిమ భాషయగు హెబ్రూ భాషనుండి అనువాదము చేయవలసి యుండెను.

ఆంగ్లేయ బైబిలులో "In the begining God created the heaven and the earth" అనియు, హిందీ బైబిలు నందు- "ఆదిమేం పరమేశ్వర్‌నే ఆకాశ్ ఔర్ పృథ్వీకీ సృష్టికీ." అనియు వ్రాయబడి యున్నది. అనగా- "ఆదియందు దేవుడు ఆకాశమును. భూమిని సృజించెను" అని యర్థము.

ప్రశ్న:- అటులైన, ఆదియందు దేవుడు సృజించిన యాకాశము అనాదిగానున్న యాకాశము కాదా?

జవాబు:- కాదు. అయ్యది సనాతనము, ప్రస్తుతము మనము చూచుచున్న ఆకాశమునే దేవుడు సృజించెను.

ప్రశ్న:- సృజించుటనగా అర్థమేమి?

జవాబు :— "సృష్టంనిశ్చితే బహుళే త్రిషు" అనగా, 'సృష్ట' శబ్దము నిశ్చయింపబడిన దానికిని. బహుళమైన దానికిని పేరు. "సృజతేస్మ సృష్టం" సృజింపబడునది సృష్టము. (గురుబాల ప్రబోధిక)

ప్రశ్న :— లేనివాటిని ఉన్నట్లుగా పిలుచుట దేవునికి సాధ్యము కాదా?

జవాబు :— దేవునికి సాధ్యమే రోమా 4:17. ఆ సమయమునకు ఆ స్థలమున నుండక పోయినను దేవుడు తనమాట మాత్రముచేత ఆజ్ఞాపించి లేనిదానిని కలుగ జేయగలడు. ప్రమాణ మిదిగో — "యెహోవా వాక్కుచేత ఆకాశములు కలిగెను. ఆయన నోటి ఊపిరి చేత వాటి సర్వసమూహము కలిగెను .... ఆయన మాట సెలవియ్యగా దాని ప్రకారమాయెను. ఆయన ఆజ్ఞాపించగానే కార్యము స్థిరపరచ బడెను." కీర్తన 33:6-9.

"విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటియొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు ఋజువై యున్నది. దానిని బట్టియే పెద్దలు సాక్ష్యము పొందిరి. ప్రపంచములు దేవుని వాక్యము వలన నిర్మాణమైనవనియు అందుచేత దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింపబడ లేదనియు విశ్వాసముచేత గ్రహించుకొనుచున్నాము." హెబ్రీ 11:1-3. దేవుడు — వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను." ఆదికాండము 1:3.

పై వాక్యముల ప్రకారము ఆదియందు యాకాశములును వాటి సర్వసమూహములగు జ్యోతులును, గ్రహములును దేవుని మాటవలన సృజింపబడెను. అటుతరువాత మహా ప్రళయము సంభవించి భూమిని

మహాజలములు ముంచివేయగా చీకటి అగాధ జలములపైన కమ్మి యుండెను. సూర్యుని వెలుగు అడ్డగింపబడెను. కనుక దేవుడు ఆజ్ఞాపించినంతనే దాగియుండిన వెలుగు మరల ప్రకాశింప సాగెను. ఈ విషయమును విపులముగా తెలిసికొన గోరువారు డాక్టరు స్కోఫీల్డు బైబిలును పఠింప మనవి.

ప్రశ్న:- ప్రపంచమునకు దేవుని వాక్కు ఉపాదాన కారణమా? నిమిత్త కారణమా?

జవాబు :- దేవుని వాక్కు ప్రపంచమునకు నిమిత్త కారణమే. ఉపాదాన కారణ మెంతమాత్రము కాదు. అట్లయ్యెనేని ద్వైతము నంగీకరింప వలసియున్నది. అప్పుడు శబ్దబ్రహ్మయగు దేవుడే ప్రకృతిగా మారెనని చెప్పవలసి యుండును. కాని, దేవుని వాక్యము వేరు; ప్రకృతి వేరు. గమనించుడు — "ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను. వాక్యము దేవుడై యుండెను. ఆయన (క్రీస్తు) ఆది యందు దేవుని యొద్ద యుండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగ లేదు." యోహాను 1:1-3.

మహాప్రళయమున ప్రకృతి యంతయు అచేతనమై యుండెను. "దేవుడు ఆత్మయై యున్నాడు" యోహాను 4:24. గనుక ఆయన ప్రళయ జలములపై ఆసీనుడై యుండెను. ఆదికాండము 1 : 2. "యెహోవా స్వరము జలముల మీద వినబడుచున్నది. మహిమగల దేవుడు ఉరుమువలె గర్జించుచున్నాడు మహాజలములమీద యెహోవా సంచరించు చున్నాడు. యెహోవా స్వరము బలమైనది అది ప్రభావము గలది." కీర్తన 29:3,4.

హైందవ మతగ్రంథములలో కూడా పై విషయము ఛాయా మాత్రముగ వర్ణింపబడి యున్నది. "నారాయణుడు" జలములపై నున్న ఆదిశేషునిపై వసించి యున్నట్లు హిందువులు అంగీకరింతురు. "నారా" యనగా జలములు వాటిని "అయనము" అనగా, నివాస స్థానముగ జేసికొన్నవాడు గనుక నారాయణుడని దేవుడు పిలువబడు చున్నాడు. పై తానదు తీవ్ర సర్పముగను, వంకర సర్పముగను అతడు సముద్రము మీదనున్న మకరముగను సత్యవేదమగు బైబిలులో వర్ణింపబడెను. యెషయా 27:1: – 'నారాయణ' శబ్దమునకు నానార్థములు గలవు. అందొకటి "నాశబ్దా యమంతే నిర్గచ్ఛంతే యస్మాత్సరాయణః, రాయణాదన్యో అరాయణః, అరాయణో భవతీతి నారాయణః శబ్దగమ్య ఇత్యర్థః" ఎవనివలన శబ్దములు బయలు వెడలు చున్నవో అతడు రాయణుడు. రాయణుడు గాని వాడు అరాయణుడనగా–మూగవాడు, అరాయణుడు కానివాడు – శబ్దగమ్యుడు (లేక) శబ్దములు పుట్టించువాడు 'నారాయణుడు'. మరియు "నరస్యేదంనారం అవతారేషునారం, వపురయతి ఇతినారాయణః" (గురుబాల ప్రబోధిక) అనగా, నరసంబంధమైన శరీరము నారము; అవతారముల యందు నరశరీరమును బొందువాడు నారాయణుడని భావము. ఈ మాటలు దైవతారుడగు క్రీస్తును సూచించుచున్నవి. శబ్దబ్రహ్మయగు ప్రణవము క్రీస్తే.

దైవత్రిత్వముగల ఒక్కే దేవుడు–తండ్రి; కుమారుడు పరిశుద్ధాత్మలుగా వ్యవహరించినట్లు సత్యవేదమగు బైబిలు సాక్ష్యమిచ్చుచున్నది. మత్తయి 3:16,17.

ప్రశ్న :– మహాప్రళయమున చలనములేని ప్రకృతికి చలనమెట్లు కలిగెను?

జవాబు :- పరమాత్మ వలననే కలిగెను. దేవుడు మరల సృష్టింపజేయ సంకల్పించినంతనే ఆత్మశక్తి క్రిందను సంకల్పము పైనను యున్నందున బైబిలులో నిటుల వ్రాయబడియున్నది- "చీకటి అగాధ జలములపైన కమ్మియుండెను. దేవుని ఆత్మ జలములపైన అల్లాడు చుండెను." ఆదికాండము 1:2 (అల్ల+అడు = చలించు) అంతట చలనము కలిగెను. ఈ విషయమై ఆర్షేయములు కూడ సాక్ష్య మిచ్చుచున్నవి ఎట్లనగా - మహాప్రళయమునందు చలనములేని ప్రకృతికి చలనమును కలుగజేసిననేగాని జగత్తు ఉత్పన్నముకాదు. ఆ చలనమును కలుగజేయువాడు దేవుడు. ఆయనే పరమాత్మ.

"ఆత్మావా ఇదమేక ఏవాగ్ర ఆసీత్, నాన్యత్కించన మిషత్- సఈక్షత లోకాన్ను సృజాయతి; సఇమాని లోకాన్ సృజతాం భోమరీ చీర్మరమాపః" (ఐతరేయ బ్రాహ్మణము 1:1-2)

చూడదగిన ప్రమాణ వాక్యములు :-

బృహదారణ్యకోపనిషత్ 1 - 4 - 1. ఛాందోగ్యోపనిషత్ 6-2-1; 6 8-7.

"ఆత్మన ఆకాశః సంభూతః" మొదలగు ఇతర సృష్టి వాక్యములవలెనే ఇచట గూడ పరమాత్మయే గ్రహింపబడును. పై వాక్యముల భావమేమనగా-"సృష్టికి పూర్వము ఆత్మ యొకటిగా నుండెను. ఇతరమైనదేదియు వ్యాపారము కలిగియుండలేదు. లోకములను సృజించెదను గాకయని పరమాత్మ ఆలోచించెను. (ఐత. 1-1-2) అని ఐతరేయ బ్రాహ్మణ వాక్యము వినవచ్చుచున్నది.

లోకసృష్టి యున్ననో పరమేస్మరునిచే ప్రేరింపబడి, అతని కంటె భిన్నుడగు ఈశ్వరుడను మరియొకనిచే చేయబడినదని శృతి,

స్మృతుల వలన తెలియు చున్నది. "సృష్టికి పూర్వము ఇది పురుషాకారమున నున్న ఆత్మయె యుండెను. (బృహదారణ్యకోపనిషత్ 1-4-1) అనియు, అతడు ప్రథమ శరీరి, అతనినే పురుషుడందురు; లోకములకు ఆదికర్తయగు హిరణ్య గర్భుడు సృష్టికి పూర్వముండెన"ని మనుస్మృతియు వలుకుచున్నవి. ఐతరేయ బ్రహ్మణ పూర్వ ప్రకారణము (2,1-3-1) విచిత్రమగు నీ సృష్టికి ప్రజాపతి కర్తయని చెప్పుచున్నది.

ఇయ్యది 'సృష్టికి పూర్వము పురుషాకారమగు ఆత్మగానుండెను.' అను వాక్యమునందు ఆత్మ శబ్దము ఆ హిరణ్యగర్భుని' యందు ప్రయోగింపబడుచున్నది "సూర్యాది తేజ స్వరూప పదార్థముల గర్భము; అనగా ఉత్పత్తి స్థానము, గనుక పరమేశ్వరునకు హిరణ్య గర్భుడని పేరు" (సత్యార్థ ప్రకాశము)

క్రీస్తుప్రభువే పరమాత్మయని బైబిలు చెప్పుచున్నది. 2 కొరింథీ 3:17.

పరమాత్మ సృష్టికర్తయని గ్రహించినచో, ప్రప్రథమమున మహాభూత సృష్టి చెప్పవలసియున్నది మహాభూతముల యొక్క ఒక విధమగు సన్నివేశమే లోకములు. సూర్య కిరణములు, పృథివి మొదలగునవి. (ఐతరేయ. 1-2) సృజ్యమాన వస్తువులకు లోకములని పేరు. పరమాత్మ చేతనుడగుటచే ఆలోచనా సామర్థ్యమాతనికి కలదని స్పష్టమగుచున్నది. అన్నిటియందు పూర్ణుడగుటచే నతని పురుషుడందురు

సత్యవేదమగు 'బైబిలు' నందలి ఆదికాండములో వ్రాయబడిన సృష్టిక్రమమును ఆర్యవేదములు కూడ వివరించుట గమనార్హము. చూచుడు—ఋగ్వేదము, దశమ మండలం, 109 సూక్తమ్, 7వ

ఋక్కునందు–"ఇయం విసృష్టిర్యత ఆబభూవ యదివా దధేయదివాన।
యో అస్యాధ్యక్షః పరమే వ్యోమన్త్సో అంగవేదయది వానవే॥

భావము :– ఓ మనుష్యుడా! ఎవనిచే నీ సృష్టి ప్రకాశితమై యున్నదో, యెవడు జగత్తును ధరించి ప్రళయము చేయుచున్నాడో, జగత్తునకు స్వామియో, ఏ వ్యాపకునియందు యీ జగత్తంతయు ఉత్పత్తిస్థితి ప్రళయములను బొందుచున్నదో, అతడే పరమాత్మ. అతని నీవు తెలిసికొనుము.

ఋ॥ తమ ఆసీత్తమసా గూఢమగ్రే ప్రకేతం సలిలం సర్వ
మా ఇదం। తుచ్ఛ్యే నాభ్వపిహితం యదాసీత్తపసస్త
న్మహినా జాయతైకమ్॥ (ఋగ్వేదము 10 మం; 129 సూ.
3వ మంత్రము)

అనగా – ఈ జగత్తంతయు సృష్టికి పూర్వము అంధకారముచే నావృతమైయుండెను. జలములు సర్వత్ర వ్యాపించి యుండెను. జగత్తంతయు పరమేశ్వరుని ఎదుట నొక ప్రదేశమందు ఆచ్ఛాదితమై యుండెను పిమ్మట పరమేశ్వరుడు తన సామర్థ్యముచే కారణరూపము నుండి కార్యరూపము చేసెను. మరియు –

ఋ. సూర్యాచంద్రమసౌ ధాతా యథాపూర్వమకల్పయత్।
దివంచ పృథ్వీంచాంతరిక్ష మథోస్వః॥

(ఋగ్వేదము 10 మం 191 సూ. 3వ ఋక్కు)

అనగా – పరమేశ్వరుడు పూర్వకల్పమున సృజించిన రీతిగా యిప్పుడును సూర్యుని, చంద్రుని, భూమిని తదనంతరము సమస్త పదార్థములను చేసినాడు.

టకు వాడు ఏపాటివాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటి వాడు? దేవునికంటె వానిని కొంచెము తక్కువవానిగా చేసియున్నావు మహిమా ప్రభావములతో వానికి కిరీటము ధరింప జేసియున్నావు నీ చేతిపనులమీద వానికి అధికారమిచ్చియున్నావు" కీర్తన 8:1-.

మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకనినుండి ప్రతిజాతి మనుష్యులను సృష్టించి, వారు ఒకవేళ దేవుని తగవులాడి కనుగొందురేమోయని, తనను వెదకు నిమిత్తము నిర్ణయకాలమును వారి నివాసస్థలముయొక్క పొలిమేరలను ఏర్పరచెను; ఆయన మనలో యెవరికిని దూరముగా యుండువాడు కాడు. మన మాయనయందు బ్రతుకుచున్నాము, చలించుచున్నాము. ఉనికి కలిగియున్నాము." అ. కార్యములు 17:26-28.

## సత్యాన్వేషులారా !

మనమింత వరకు 1. ప్రకృతి, 2. మనో, 3. లిఖితవేదముల వలన దేవుడున్నాడని తెలిసికొంటిమి. ప్రతి మతస్తుడు తాను నమ్మిన వాడే నిజదైవమని భావించుట కద్దు. ప్రస్తుతకాలములో ఎందరో మతముల బాహ్యస్వరూపములతో తృప్తిపడుచు తాము ఆస్తికుల మనుకొనుచున్నారు. కాని విఫలులగుచున్నారు. దీనికి కారణము మూఢ విశ్వాసమే.

"మానవ వాదము (Humanism) లో వ్యక్తికి సర్వ ప్రాధాన్యము యిస్తారు. మానవ సేవయే ఉత్తమం అంటారు. ఋజుప్రవర్తన, సంబద్ధత, సామరస్యం వారికి ప్రధానం. సహజంగా మానవుడు మంచివాడని, చెడుగు అనేది సంఘంలోనే వుంది అని, ఆ చెడుగును తొలగిస్తే మానవుని మంచితనం వెల్లివిరసి అతడు అభివృద్ధి పొందు

లాడని వారి వాదన, అయితే మతం మాత్రం మానవునిలోనే సహజ మైన లోపం ఉంది అంటుంది." యని సుప్రసిద్ధ తత్వవేత్తయగు డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణయ్యగారు వ్రాసిరి. (ధర్మోద్ధరణ 21పుట)

జర్మనీ దేశస్థుడగు మానసిక తత్వవేత్త "ఫ్రోబెల్" మహా శయుని వాదమననుసరించి సహజాతములు (Instings) పితృ పారంపర్యముగా వచ్చుచు బాల్యావస్థనుండియు మానవుని అభిరుచుల నభివృద్ధి చేయుచుండునని కొందరు చెప్పుదురు. అయితే ప్రముఖ మానసిక తత్వవేత్తయగు 'ఎడ్విక్' వాదప్రకారము పరిసర ప్రభావ ముల వలననే బాలుడు బాగుపడుట గాని, చెడిపోవుటగాని జరుగు చుండునని మరికొందరు వాదింతురు. ఈ యిరువురు మానసికవాదులు చెప్పిన దానిలో కొంత సత్యము కలదు. కాని, పూర్తిగా వారి వాదము నంగీకరింప జాలము. కారణమేమన, "మనాత్ మనవః" అను నార్యోక్తి ననుసరించి ఆలోచించునతడే మానవుడై యున్నాడు. అతడు స్వేచ్ఛాజీవి యగుటచే తన అంతరంగమందు చెలరేగు సహ జాతముల నణచుకొనగలడు; తన పొరుగుననున్న పరిస్థితులకు లొంగక వాటినధిగమించ గలడు. కాబట్టి నరుడొనరించిన మంచి చెడ్డలను గూర్చి దేవుడు తీర్పు దినమందు విమర్శించనై యున్నాడు. (ప్రసంగి 7 : 29; 12 : 14).

ప్రతి సత్యాన్వేషి తాను నమ్మిన దేవుడు పరిశుద్ధుడా? పాపియా? యని పరిశీలించుట వలన నిజదేవుని తెలుసుకొన గలడు మనవలె ధనేషణ, దారేషణ, పుత్రేషణ యను యీ షణత్రయము చేతను, కామ క్రోధ లోభ మోహ మదమాత్సర్యములకు అరిషడ్వర్గము వలనను బాధింపబడినవాడెవ్వడైనను దేవుడు కాడు సుమా!

ప్రశ్న :– దేవుడు మానవులకిచ్చిన గ్రంథమేది?

జవాబు :– బైబిలు. గ్రీకుసంఘ పితరుడగు 'జాన్ క్రిసోస్టము' అను నాతడు క్రీ. శ. 336-40 సంవత్సరములలో పరిశుద్ధ లేఖన భాగములను సమకూర్చి "బైబిల్"యను పేరు పెట్టెను. "బిబ్లాస్" యను గ్రీకుపదమునుండి 'బైబిల్' యను మాట పుట్టెను. దీనికి 'గ్రంథము'యని యాంగ్రీకరింపబడెను. 'గ్రంథము'నకు సమకూర్చ్చిటయని భావము. కనుక, బైబిలును 'సంహిత' యన నొప్పును. ఇందు అరువదియారు పొత్తములు గలవు.

బైబిలును వ్రాయించిన వాడు దేవుడు, వ్రాసినవారు ప్రవక్తలు. ఇందుకు ప్రమాణము లెన్నియో గలవు. ఉదాహరణార్థము కొన్నింటి నిట వ్రాయుచున్నాను–

"ఒకడు తన ఊహనుబట్టి చెప్పుటవలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించు కొనవలెను. ఏలయనగా – ప్రవచనము ఎప్పుడును మనుష్యుని యిచ్ఛను బట్టి కలుగలేదుగాని, మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింప బడినవారై దేవుని మూలముగ పలికిరి." 2వ పేతురు 1:20,21.

"యెహోవా ఆత్మ నా ద్వారా పలుకుచున్నాడు; ఆయన వాక్కు నానోటనున్నది. ఇశ్రాయేలీయుల దేవుడు సెలవిచ్చుచున్నాడు." 2వ సమూయేలు 23;2.

"రాబోవు దినములలో చిరకాలమువరకు నిత్యము సాక్ష్యార్థముగా నుండునట్లు నీవు వెళ్ళి వారియెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము." యెషయా 30:8.

సత్యవేదమగు బైబిలు 'శ్రుతి' యనదగియున్నది. "శ్రూయతే యితిశ్రుతిః" యనగా వినిపించునది గనుక శ్రుతి. ప్రమాణమిదిగో –

"మీరు కుడి తట్టయినను ఎడమ తట్టయినను తిరిగినను — ఇదే త్రోవ, దీనిలో నడవుడని నీ వెనుకనుండి యొకశబ్దము నీ చెవులకు వినబడును. యెషయా 30:21.

"ఋషయః మంత్రద్రష్టారయః" అనగా, ఋషులు మంత్రములు చూచిరందురు 'అమంత్రం అక్షరం నాస్తి' యనగా, మంత్రముగాని అక్షరమెద్దియును లేదు. క్షరముకానిది అక్షరము; అనగా — నశించనిది; కనుక "వాచా విరూపాయ నిత్యయా" వాక్కు రూపములే దైనిత్యముండును. వాక్కు అక్షరరూపమున కన్పించుటచే ఋషులు (లేక) ప్రవక్తలు దేవుని వాక్కులను చూచిరని జెప్పబడుచున్నది

"యెహోవాయొద్ద నుండి వచ్చి 'యిర్మియా'కు ప్రత్యక్షమైన వాక్కు దేవుడగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.... నేను నీతో చెప్పిన మాటలన్నిటిని ఒక పుస్తకములో వ్రాసియుంచుకొనుము." యిర్మియా 30:1-3.

"దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది" 2వ తిమోతి ః 7.

"పూర్వకాలమందు నానా సమయములలో నానా విధములుగా ప్రవక్తలద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని (క్రీస్తు) ద్వారా మనతో మాటలాడెను. ఆయన కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను, ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను. ఆయన దేవుని మహిమయొక్క తేజస్సును; (లేక ప్రతిబింబమును) ఆయన తత్వముయొక్క మూర్తిమంతము నైయుండి తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు

(నరుల) పాపముల విషయములో శుద్ధీకరణము తానేచేసి .... ఉన్నత లోకమందు ఆసీనుడాయెను." హెబ్రీ 1:1-4

ప్రశ్న :– బైబిలును దేవుడు వ్రాయించి యున్నచో అందు యనేకుల చరిత్రలు యుండుటకు గల కారణమేమి?

జవాబు :– త్రికాలజ్ఞుడగు దేవుడు మానవజాతిని సృజించినది మొదలు వారికి తానేమిచేసినది, వారెట్లు ధర్మమార్గమును వీడినది, అయిన యున్నాడనుటకు ఆయన భక్తుల జీవిత సాక్ష్యములు పుట్టబోవు మానవుల కందరికి అవసరమై యుండుటచే వారి వీరిచరిత్రలు వ్రాయబడియుండుట అవసరమై యున్నది పుట్టినవారి చరిత్రమాత్రమేగాక పుట్టనైయున్నవారి చరిత్రలు కూడ బైబిలులో వ్రాయబడి యుండుటచే దేవుడు ఆ గ్రంథమును వ్రాయించెననుటకు ఋజువునై యున్నది.

ప్రశ్న – పరిశుద్ధ గ్రంథములో ఆ పరిశుద్ధుల చర్యలను గూర్చి వ్రాయబడి యుండనేల?

జవాబు;– "ఓర్పు వలనను, లేఖనముల వలన ఆదరణ వలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు బోధకలగు నిమిత్తము వ్రాయబడియున్నవి." రోమా 15:4.

"మరియు వారివలె మనము వ్యభిచరింపక యుందుము; వారిలో కొందరు వ్యభిచరించినందున ఒక్క దినముననే ఇరువది మూడు వేల మంది కూలిరి; మనము ప్రభువును శోధింపక యుందము; వారిలో కొందరు శోధించి సర్పములవలన నశించిరి; మీరు సణుగకుడి; వారిలో కొందరు సణిగి సంహారకునిచేత నశించిరి. ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి సంభవించి, యుగాంతమందున్న మనకు బుద్ధికలుగుటకై వ్రాయబడెను. తాను నిలుచున్నానని తలంచుకొను వాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను " 1 కొరింథీ 10:8-12.

పాపమును ఖండించి నీతిని ప్రతిపాదించుటచే బైబిలు పరిశుద్ధ గ్రంథమను పేరున ప్రకాశించుచున్నది.

ప్రశ్న:- దేవుడు తన నామమును ఎప్పుడయినను యెవరికైనను తెలియజేసెనా? లేక మానవులు మాత్రమే ఆయనకు యనేక నామకరణములను చేసిరా?

జవాబు :- దేవుడే ప్రవక్తయగు మోషేకు తన నామమును తెలియజేసెను. ఎట్లనగా-

"అందుకు దేవుడు – నేను 'ఉన్నవాడను' అనువాడనై యున్నానని మోషేతో చెప్పెను. మరియు ఆయన – ఉండుననువాడు మీ యొద్దకు నన్ను పంపెనని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పవలెనను.... మీ పితరుల దేవుడైన యెహోవా....మీ యొద్దకు నన్ను పంపెనని నీవు వారితో చెప్పవలెను. నిరంతరము నా నామము ఇదే. తరతరములకు ఇది నా జ్ఞాపకార్థనామము." నిర్గమ 3:14,15.

ది 4-2-1965వ తేదీ గురువారము 'ఆంధ్రప్రభ' సంపాదకీయంపైన శ్రీ రమణ మహర్షి సూక్తులు యిటుల వ్రాయబడెను- "యెహోవా అంటే 'నేను ఉన్నాను' అని అర్థం. భగవంతుని గురించి యింత సూటిగా చెప్పేమాట ఇంకొకటిలేదు. 'బ్రహ్మైవాహం' 'అహంబ్రహ్మాస్మి,' 'సోహం' కంటె సూటిగా బైబిలులోని 'నేను యెహోవాను' అన్న వాక్యం భగవత్స్వరూపాన్ని నిర్వచిస్తున్నది."

ప్రశ్న :- దేవుడు నేనే దేవుడను మరి ఏ దేవుడును లేడని చెప్పెనా? అటుల చెప్పెనేని యది అహంభావము కాదా?

జవాబు :- ప్రపంచమందు ప్రజలు నిజదేవుని తెలిసికొనలేక దేవునికి ప్రతిగా యనేక కల్పిత దైవములను ఆరాధించుటచే వాస్తవమగు దేవుడు యిటుల మాటలాడెను-

"భూమిని కలుగజేసిన వాడను నేనే, దానిమీదనువ్న నరులను నేనే సృజించితిని. నా చేతులు ఆకాశములను విశాలపరచెను; వాటి సర్వసమూహమునకు నేను ఆజ్ఞ యిచ్చితిని .... యెహోవాను నేనే మరి ఏ దేవుడును లేడు. అంధకార దేశములోని మరుగైన చోటున నేను మాటలాడలేదు..........నేను న్యాయమగు సంగతులు చెప్పువాడను, యథార్థమైన సంగతులు తెలియజేయువాడను అగు యెహోవాను నేనే కూడిరండి జనములలో తప్పించుకొనిన వారలారా! దగ్గరకు వచ్చి కూడుకొనుడి. తమ కొయ్య విగ్రహములను మోయుచు రక్షింపలేని దేవతలకు మొరపెట్టువారికి తెలివిలేదు. మీ ప్రమాణ వాక్యములు నా సన్నిధిని తెలియజేయుడు. జనులు కూడుకొని ఆలోచన చేసికొందురు గాక. పూర్వకాలము మొదలుకొని ఆ కార్యమును తెలియజేసిన వాడెవడు? చాలా కాలము క్రిందట దాని ప్రకటించినవాడెవడు ? యెహోవానగు నేనేగదా? నేను తప్ప వేరొక దేవుడు లేడు. నేను నీతిపరుడనగు దేవుడను నేనే; నేను తప్ప మరి ఏ దేవుడును లేడు. భూదిగంతముల నివాసులారా? నావైపు చూచి రక్షణ పొందుడు; దేవుడను నేనే మరి ఏ దేవుడును లేడు. యెషయా 45,12, 18-22.

పైరీతిగా నిజమైన దేవుడు యోహాను 5:20. తనను గూర్చి ప్రవక్తల ద్వారా మాటలాడుట మాత్రమే కాక అన్య చక్రవర్తులు కూడ ఆయనే దేవుడని సాక్ష్యమిచ్చుట గమనార్హము. చూడుడు—

బాబెలురాజగు "నెబుకద్నెజరు" ఇట్లనెను–"షద్రకు, మేషాకు, అబేద్నెగోయమను వీరి దేవుడు పూజర్హుడు; ఆయన తన దూతనంపి తన్నాశ్రయించిన దాసులను రక్షించెను. వారు తమ దేవునినిగాక మరి ఏ దేవునికి నమస్కరింపకయు యుండుమని తమ దేహములను అప్పగించి రాజు యొక్క ఆజ్ఞను వ్యర్థపరచిరి. కాగా నేనొక శాసన

మును నియమించుచున్నాను. ఏదనగా-ఇవ్విధముగ (అగ్ని నుండి రక్షించుటకు సమర్థుడగు దేవుడుగాక మరి ఏ దేవుడును లేడు" దానియేలు 3:28,29.

"మాదీయుడగు 'దర్యావేషు' రాజు లోకమందంతట నివసించు సకల జనులకును, రాష్ట్రములకును, ఆయా భాషలు మాటలాడువారికి ఈలాగు వ్రాయించెను - మీకు క్షేమాభివృద్ధి కలుగునుగాక. నా సముఖున నియమించినదేమనగా - నా రాజ్యములోని సకల ప్రభుత్వముల యందుండు నివాసులు దానియేలు యొక్క దేవునికి భయపడుచు ఆయన సముఖమున వణకుచుండవలెను. ఆయనే జీవముగల దేవుడు, ఆయనే యుగయుగములుండువాడు. ఆయన రాజ్యము నాశనము కానేరదు ఆయన యాధిపత్యము తుదముట్టకుండును. ఆయన విడిపించువాడును రక్షించువాడునై యుండి. పరమందును భూమి మీదను సూచక క్రియలను ఆశ్చర్య కార్యములను చేయువాడు. ఆయనే సింహముల నోటనుండి యీ దానియేలును రక్షించెను." దానియేలు 6:25-27 కావున "యెహోవాయే నిజమైన దేవుడు, ఆయనే జీవముగల దేవుడు సదాకాలము ఆయనే రాజు." యిర్మీయా 10 : 10

సర్వ శరీరులకు యెహోవాయే దేవుడు. యిర్మీయా 32:27.

ప్రశ్న :– త్రిమూర్తులనబడు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు దేవుళ్ళు కారా?

జవాబు :- పాపము చేయువారెవ్వరైనను పరమాత్మ కాదు. త్రిమూర్తులు ఆయా పాపములను చేసినట్లు అనేక హిందూమత గ్రంథములలో కలదు. గ్రంథ విస్తరణ భీతిచే నవన్నియు యీ పొత్తమందు

వ్రాయబడలేదు; కాని జిజ్ఞాసువుల యుపయోగార్థమై త్రిమూర్తులే తమ తప్పిదముల నొప్పుకొనిన విషయములను వ్రాయుచున్నాను.

1) బ్రహ్మ తన అపరాధమును యొప్పుకొనినట్లు స్కాంద పురాణము, పక్షితీర్థ మహాత్మ్యము, 8వ అధ్యాయములో లిఖింపబడెను. అదేమనగా —

శ్లో॥ ఇతిద్వచనం శ్రుత్వా ప్రజాపతి తథాబ్రవీత్,
అజ్ఞానా దపమానేన సావిత్రీ కుపితాగదా॥
ఆదనారాయణః పుత్రమ్ వినింద్యమతి వర్ణితమ్॥

అనగా – నారాయణుని మాటవిని బ్రహ్మ యిట్లనెను - నేను అజ్ఞానముచేత సావిత్రి నవమానించితిని. అందుకు సావిత్రి కోపించి నన్ను విడిచి పోయెనని చెప్పెను. అంత నారాయణుడు తన పుత్రుడగు బ్రహ్మ బుద్ధిహీనతను వర్ణించెను.

2) స్కాందపురాణములోని, రుద్రకోటి మహాత్మ్యం 7వ అధ్యాయములో —

శ్లో॥ తతోవిష్ణు సమాగత్య ప్రణమ్య మునిపుంగవమ్।
ప్రమాదో ద్రోహమారబ్దం క్షమయేస్తేత్వభియాచితః॥

అనగా – విష్ణువు భృగుమహర్షికి నమస్కరించి నేను ప్రమాద వశాత్తు చేసిన ద్రోహమునకు క్షమాపణ నిమిత్తమై మిమ్ము యాచించితి నని చెప్పెను

3. ఒకప్పుడు శివుడు బ్రహ్మ శిరస్సును ఖండింప ఆయనకు బ్రహ్మ హత్యా పాతకము చుట్టుకొనెను కనుక శివుడు నారదునితో యిట్లనియె —

శ్లో॥ అహంస్వ అపరాధనమాలయో కిఞ్చనోగతిః?
త్వమేవోపాయ భూతోమే భవేతి ప్రార్థనామతిః।
శరణాగతి రిత్యుక్తదేవోస్మిన్ ప్రయుజ్యయమ్॥
(విశ్వక్సేను సంహిత, రుద్రనారద సంవాదము)

అనగా — నేను అపరాధములకు యునికిపట్టును కొంచెమైనను నీతిలేదు నారదా! నీవేనాకు ఉపాయభూతుడవుకమ్మ అని ప్రార్థనా బుద్ధిగలవాడనైతిని. నీవే శరణము; ఈ విషయములో కరణించవలయును.

సత్యాన్వేషులారా! పై వాక్యముల వలన త్రిమూర్తులు పాపులని గ్రహించితిమి. అయితే యేసుక్రీస్తు పాపముచేయలేదు (యోహాను 8:46; హెబ్రీ 7:26)

దేవీ భాగవతము 4వ స్కంధము 8వ అధ్యాయములో —

శ్లో॥ బ్రహ్మా విష్ణుస్తథా రుద్రస్తే చాహంకార నృపసత్త॥
భ్రమన్తస్మిన్ మహాగాధే సంసారే నృపసత్తమా॥

అనగా, ఓ రాజా! బ్రహ్మ విష్ణు మహేశ్వరులు అహంకారముచే నజ్ఞానులై ఈ సంసారమున మునిగి తేలుచున్నారు.

వేమనయోగి యిట్లనెను —

వ॥ కాళ్ళముందు ఏరు కడకీదగా లేక
బుగ్గురీతగాండ్లు మునిగి చెడిరి
నరుని ఈదుమనిన నగుబాటుగాదరో
విశ్వదాభిరామ వినురవేమ

నహోపనిషత్ మూడవ అధ్యాయములో —

శ్లో॥ బ్రహ్మ విష్ణు రుద్రశ్చ సర్వనాభూత జాతయః।
నాశనమేవాను భవంతి సలివానివబాదబమ్।

అనగా, ఉదకములు బడబాగ్నియందు నాశనమొందునట్లు బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు అగు శివుడు పంచభూతముల వలన బుట్టిన సర్వమాను నాశనమునకే వరుగెత్తు చున్నవి.

ప్రశ్న :- శ్రీ రామకృష్ణులు దైవావతార పురుషులు కారా?

జవాబు :- వారు మనవలె పుట్టి మనము పాపము చేసిన రీతిగా పాపులైయుండి అరిషడ్వర్గము చేతను, ఈషణ త్రయముల వలనను బాధింపబడిన వారగుటచే శ్రీరామ కృష్ణులు దైవావతార పురుషులును, ముక్తి దాతలును కారు.

విశ్వామిత్ర వసిష్ఠ సంవాదమందు విశ్వామిత్రుడిట్లనియె —

వ॥ నరసురాసుర యక్షగాన గంధర్వ
పరులందునుదియు నెవ్వారలయందు
మెంతనివారలం బొదగాన యేము
శంకరునాన ముజ్జగములయందు,
వేమనయోగి యిట్లు వ్రాసిరి —

వ॥ కనక మృగము భువివి కద్దులేదనకను
తరుణి విడిచి చనియె దాశరదియు
తెలివిలేనివాడు దేవుడెట్లాయెరా ?
విశ్వదాభిరామ వినుర వేమ.

శమంతక మణిని ధరించుటకు తనకుగాని, బలరామునికిగాని ఎంతమాత్రమును యోగ్యత లేదని శ్రీ కృష్ణుడు పలికెను. ఆ పలుకులు విష్ణుపురాణము 6వ ఆశ్వాసములో నిటులగలవు —

సీ॥ "షోడశ సహస్రసుందరీ జనమోహితుడనగా నేనోపుదునె ధరింప
నా మీద మూర్ఛ యెన్నడును బాయదటుగాన
సత్యభామకు బూన్ప శక్తిలేదు;
ప్రతి దినంబును మద్యపానంబు గాలించు
బలభద్రునకు ధరింపగరాదు;
సతులలో గూడి సంసారము ల్ జేసిన
వారెవ్వరును దాల్పలేరు భూమి;"

పాఠకులారా! శ్రీ కృష్ణుడు ఆ మణిని ధరించుటకే యర్హుడు కానప్పుడు మన పాపములనెట్లు బాపగలడు?

శ్రీ రాముడు తనకు గూర్చి పాపినని చెప్పుకొనెను. వాల్మీకి రామాయణము అరణ్యకాండ, 63వ స్వర్గ, 4వ శ్లోకములో —

శ్లో॥ పూర్వంమయానూన మప్సికాని పాపానికర్మాణ్య అకృత్
కృతాని, తత్రామద్యావతితో విపాకో దుఃఖేన
దుఃఖం యదహం విశామి॥

అనగా – పూర్వము నేను నిశ్చయముగా అనేక పాపకర్మ కొనర్చితిని. కావున వాని ఫలితమిప్పుడు దుఃఖరూపమున అనుభవింప వలసివచ్చెను. కాబట్టి రామకృష్ణులు ముక్తి దాతలు కాజాలరు.

ప్రశ్న :– దేవతలు యున్నారా? లేరా?

జవాబు :– యున్నారుగాని, వారు మన పాపములను బాపి ముక్తినివ్వలేరు వేద, బ్రహ్మణాది గ్రంథములలో అయా దేవి దేవతల నామములు చెప్పబడియున్నవి చూడుడు—

"యథానో మిత్రో వరుణో, యథారుద్రిచిక్ప్ కేతలి! యథావిశ్వే సజోషసః" (ఋగ్వేదం 1-4,-3) మిత్రుడు, వరుణుడు, రుద్రుడు

సమాన ప్రీతిగల సర్వదేవతలు మమ్మనను గ్రహించుటెట్లో తెలిసి కొందురుగాక.

"ఆకాశమందైనను భూమి మీదనైనను దేవతలనబడినవి ఉన్నను మనకు ఒక్కడే దేవుడున్నాడు; ఆయననుండి సమస్తము కలిగెను; ఆయన నిమిత్తమే మనమున్నాము మరియు మనకు ప్రభువు ఒక్కడే; ఆయన యేసుక్రీస్తుద్వారా సమస్తమును కలిగెను; మనము ఆయన ద్వారా కలిగినవారము. అయితే అందరియందు యీ జ్ఞానములేదు." 1 కొరింధి 8:6,7.

"యెహోవా మహాదేవుడు: (ఆయన) దేవతలందరికి పైన మహాత్మ్యముగల మహారాజు" కీర్తన 95:3.

"యెహోవా అధిక స్తోత్రము పొందగినవాడు. సమస్త దేవతల కంటె పూజనీయుడు" 96:4 "సకల దేవతలు ఆయనకు నమస్కారము చేయును." 97:7.

ప్రశ్న :– యేసుక్రీస్తు దేవుడా? దేవుని కుమారుడా?

జవాబు :– యేసుక్రీస్తు దేవుడే న్యాయశాస్త్రరీత్యా "మానవ పుత్రుడు మనుజుడు, దేవుని కుమారుడు దేవుడు." ఇంతకు పూర్వము దైవత్రిత్వము కలదని తెలిసికొంటిమి ఆ దైవత్రిత్వములో ఒకరగు యేసుక్రీస్తు ఆదియందె శబ్ద బ్రహ్మమైయుండి దేవుడైయున్నాడు. ఆయనను గూర్చి సత్యవేదమగు "బైబిలు"లో నిటుల వ్రాయబడి యున్నది. చూడుడు —

"ఈయన క్రీస్తు సర్వాధికారియైన దేవుడై యుండి నిరంతరము స్తోత్రర్హుడై యున్నాడు. తథాస్తు." రోమా 9:5.

"మహాదేవుడును మన రక్షకుడునైన యేసుక్రీస్తు." తీతు 2:13.

ప్రశ్న:- క్రీస్తు తండ్రియా? కుమారుడా?

జవాబు:- తండ్రియు, కుమారుడనై యున్నాడు, "బలవంతుడైన దేవుడు; నిత్యుడగు తండ్రి" యెషయా 9:6.

సంస్కృత భాషలో తండ్రిని 'పిత' యందురు. "పారక్షణీయః పాతిసర్వాన్ జీవాన్ సపితః" అనగా, అందరిని రక్షించి వారి యున్నతిని గోరువాడగుటచే పరమపిత యని దేవుని పిలుచుచున్నాము.

"కుత్సితాన్ మారయతీతి కుమారః" అనగా, చెడ్డగుణములను చంపుటచే కుమారుడని పిలువబడుచున్నాడు "పున్నామ్నోనరకాత్ త్రాయతి ఇతిపుత్రః" పున్నామనెడి నరకమునుండి రక్షించువాడు కావున ఆయన పుత్రుడు.

"అపుత్రస్య గతిర్నాస్తి స్వర్గోనైవచ" పుత్రుడు లేని వానికి గతియు స్వర్గమును లేవనియు, "నపుత్రస్యలోకోస్తి" పుత్రుడు లేని వానికి లోకమే లేదనియు బృహదారణ్యకోపనిషత్‌లో గలదు. "ఆత్మావై పుత్రనామాసి" ఆత్మయే పుత్రుడను పేరున బరగును.

రుగ్వేదము, ప్రథమ మండలము, 22వ అనువాక్యము 164వ సూక్తము 46వ మంత్రములో రెండవ పాదమందు-"ఏకం సద్విప్రా బహుధావదన్తి" ఒకే సత్యమును విప్రులగు మేధావంతులు యనేక విధములుగా జెప్పుచున్నారని గలదు.

కాబట్టి క్రీస్తే తండ్రియనియు, కుమారుడనియు, గురువనియు, దేవుడనియు, పుత్రుడనియు, మధ్యవర్తియనియు, అనేక నామములతో సత్యవేదమగు బైబిలునందు వ్రాయబడి భక్తులచే పిలువబడుచున్నాడు.

ప్రశ్న:- యేసుక్రీస్తు ఎప్పుడుండెను? యేమై యుండెను? ఆయన యేమి చేసెను?

జవాబు :- క్రీస్తు ఆదియందు శబ్దబ్రహ్మమై యుండెను. యోహాను 1:1,2. ఆయన దేవుని శక్తియు దేవుని జ్ఞానమునై యున్నాడు. 1 కొరింథి 1:24.

"బ్రహ్మవిద్ బ్రహ్మైవభవతి" బ్రహ్మజ్ఞానమగు (క్రీస్తు) బ్రహ్మముకన్న భిన్నుడు కాడు. ఆయన దేవుని వాక్యమైయుండి కృపా సత్య సంపూర్ణుడుగా మనమధ్య అవతరించెను. యోహాను 1:1,2:14వ

"ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆది సంభూతుడై యున్నాడు. ఏలయనగా—ఆకాశమందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని ... సర్వమును ఆయనయందు సృజింపబడెను. ఆయన అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు." కొలస్సై 1:15-17.

పై వాక్యములలో క్రీస్తు ఆది సంభూతుడనగా స్వయంభవుడై ఉన్నాడని గ్రహింపగలము. దీనికర్థమేమనగా— "యఃస్వయంభవతి సస్వయం భూరీశ్వరః" తనంతట తానే ఉన్నవాడు, ఎవని నుండిగాని, యెన్నడునుగాని, యుత్పన్నమైనవాడు కాడు. కాబట్టి పరమాత్మకు "స్వయంభు"అని పేరు. (సత్యార్థప్రకాశము)

ప్రశ్న :- గురువనగా నేమి?

జవాబు :- గుశబ్ద అంధకారస్యాత్ రుశబ్ద తన్నిరోధకః, అంధకార నిరోధత్వాత్ గురు రిత్యభిధీయతే—" (ద్వయోపనిషత్)

అనగా— 'గు' శబ్దము చీకటిని తెలియజేయుచుండ 'రు' శబ్దము దానినడ్డగించు వెలుగై ఉన్నది. చీకటిని బోగొట్టు ప్రకాశము గురువని చెప్పబడుచున్నది అజ్ఞానమను తమస్సును బోగొట్టి జ్ఞానమగు వెలుగు ననుగ్రహించు నతడే గురువు

శ్రీ వేమనయోగి యిట్లనెను —

క॥ గురుడనగా పరమాత్ముడు
వరగంగా శిష్యుడనగ భటుజీవుడగున్
గురుశిష్య జీవ సంపద
గురుతరముగ గూర్చునతడె గురువగు వేమా

"దేవుడొక్కడే దేవునికి నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తు యేసు." 1 తిమోతి 2:5.

శ్లో॥ గురు దేవ పరబ్రహ్మ గురు ఓం నిర్మాలాశాంతా॥
సాధుః మృదు భాషణః కామక్రోధ నిర్ముక్తాః సదాచార
జితేంద్రియః"

అనగా — గురువు పరబ్రహ్మమైయుండి నిర్మలుడును, శాంత స్వభావుడును సాధువును, మృదుభాషయు, కామ క్రోధాదులను, నిర్మూలించి విడిపించువాడును, సదాచార సంపన్నుడును, ఇంద్రియాదులను జయించువాడనై ఉన్నాను. మరియు —

శ్లో॥ యద్గురుయజ్ఞ కర్మంచ; యజ్ఞంచ సర్వసిద్ధిఏత్॥
యజ్ఞ ఏవ సర్వసాధ్యంచ; యజ్ఞకర్మ పరాత్పరమ్॥

దీని భావమేమనగా, గురువు చేసిన యజ్ఞమేదైతే కలదో ఆ యజ్ఞము సర్వమును సిద్ధింపజేయును. యజ్ఞమే సర్వసాధ్యము, కావున యజ్ఞకర్మ పరాత్పరమై యున్నది.

"ప్రజాపతిర్యజ్ఞః" అను శతపథ బ్రాహ్మణ వచనానుసారము ప్రజాపతి యజ్ఞమై యున్నాడు.

"యజ్ఞోవై విష్ణుః" విష్ణువు యజ్ఞము.

పై వాక్యములు "యజ్ఞుడు" యనదగిన క్రీస్తును ఆయన మహా యజ్ఞమగు బలిని సూచించుచున్నవనుట నిర్వివాదాంశము. కాబట్టి క్రీస్తు జగద్గురువును యజ్ఞ పురుషుడునై యున్నాడు.

ప్రశ్న :- క్రీస్తు ఈ లోకములో జన్మించి యిప్పటికి షుమారు 2000 సంవత్సరములేగదా ?

జవాబు :- క్రీస్తు ఈ లోకమందు కన్యయగు మరియమ్మ గర్భమందు అవతరించి మనుజులకు ప్రత్యక్ష్యమైనది యిప్పటికి రెండు వేల సంవత్సరములు, కాని ఆయన మొదట ప్రణవమగు 'ఓం' కారమైయుండెను. "ప్రణవం సర్వమూలాని ప్రణవం పాపక్షయార్ధకం ప్రణవం మంత్రబీజానాం ప్రణవం ప్రణమామ్యహం" అని వచింపబడి నటుల ప్రణవమగు క్రీస్తు సర్వమునకు మూలమైయుండి మంత్రమునకు బీజాక్షరమై యుండి మనమధ్య నరుడుగా సంచరించెను. యోహాను 1:1-3,14 ఏలయనగా, "దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరాకారముగ క్రీస్తునందు నివసించుచున్నది." కొలస్సై 2:9. క్రీస్తు ఈ లోకమందు అవతరించుటకు పూర్వమే 500 సంవత్సరములనాడు మీకాయను ప్రవక్త ఆయనను గూర్చి ఆయన జన్మింపనైయున్న గ్రామమును గురించి యిటుల ప్రవచించెను—

"బెత్లెహేమా! .... నీవు స్వల్పగ్రామమైనను (ప్రజలను) ఏల బోవువాడు నీలో నుండి వచ్చును; పురాతన కాలము మొదలుకొని శాశ్వతకాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను." లూకా 5:2. క్రీస్తే గురువు. మత్తయి 23:10.

పతంజలి మహర్షి యోగదర్శిని యందు ఇటుల వ్రాసెను— "సఏషపూర్వేషామపిగురుః కాలేనా నవచ్ఛేదాత్." (1వ అధ్యాయం,

26వ శ్లోకము). అనగా—అతడు (యేసు) ఆది గురువై యుండి కాలము చేత వేరు చేయబడుటలేదు

ఋగ్వేదము 1 మం 152 సూ 2వ మంత్రమందు వ్రాయబడి నట్లు "సత్యోమంత్రః" సత్యమగు మంత్రము క్రీస్తే ఆయనే సత్యము మార్గము జీవమునై యున్నాడు సుమా! యోహాను 14:6.

"మంత్రోగురు" మంత్రమే గురువు. ఋగ్వేదము 1మండలం 147వ సూక్తం, (మంత్రం) "అమంత్రం అక్షరం నాస్తి" మంత్రము కాని అక్షరమెద్దియును లేదు. అయాధ్వనులకు గుర్తులే యక్షరములు. కనుక శబ్దము సత్యము. ఇదియే శబ్ద బ్రహ్మవాదము. అక్షర బ్రహ్మమగు క్రీస్తు దేవుని వాక్యమైయున్నాడు.

ప్రశ్న :— క్రీస్తు దేవుడా? ఒక ప్రవక్తయా?

జవాబు :— ముస్లీములగు మహ్మదీయులు క్రీస్తును "ఏక్ లాఖ్ హస్సీహజార్ పైగంబరోంమే ఈసామసీహ్ ఎక్ బడా పైగంబర్ హై; లేకిన్ నే ఖుదానహిహై" అనగా — ఒక లక్ష ఎనుబదివేల ప్రవక్తలలో ఏసుక్రీస్తు ఒక గొప్ప ప్రవక్తయై ఉన్నాడు; కాని వారు దేవుడు కారని చెప్పుదురు

వారి ధర్మగ్రంథమగు కురాన్ షరీఫ్‌నందు 114 అధ్యాయము లున్నవి వాటిని సురాలు అందురు. వచనములను ఆయతులందురు. అందలి కొన్ని ప్రమాణములు క్రీస్తును గూర్చి యిట్లు సాక్ష్యమిచ్చు చున్నవి —

"కురుఆన్" నందలి ఇమ్రాన్ యను నాలుగవ సురా 30, 40 ఆయతులలో "ఈసా కలం ఉల్లా" అనగా — యేసుదేవుని వాక్యమని పిలుబడుచున్నాడు.

2. అదే గ్రంథమునందు "నిసా" యను సురాలోని 169వ ఆయతులో 'ఈసారుహల్లా' యనియు చెప్పబడెను.

3. 'కురాను'లో 19 సురా 17, 18. ఆ య తు ల ం దు మరియమ్మతో గాబ్రియేలు దూత—"నేను నీ ప్రభువు పంపిన దూతను నీ గర్భమున 'రుహుల్లా' అనగా – 'ఇల్లాకారుహ్' దేవుని ఆత్మ ప్రవేశించునని పలికెను.

అటులే క్రీస్తు "నూర్ ఇల్లా" యనగా – దేవుని కాంతియనియు చెప్పబడుటచే 1) దేవుని వాక్కు, 2) దేవుని ఆత్మ, 3) దేవుని కాంతి యగువాడు దేవుడని సులభముగా గ్రహింపగలము.

మహమ్మద్ 'రసూలిల్లా' యనగా, దేవుడు 'ఇల్లా'చే పంపబడిన వాడని అర్థము.

4. యేసు నిరంతర పూజ్యుడు. ఆయన యీ లోకమందును రాబోవు లోకమందును పూజ్యుడని 'కురాను' 3వ సురాలు, 40వ ఆయతు సాక్ష్యమిచ్చుచున్నది.

5. మరియను ఆమె కుమారుడైన 'ఈసా'ను తప్ప ఆదాము సంతతిలో ప్రతివానిని సైతాన్ ముట్టెను. అని కురాను 19 సురా, 19వ ఆయతులో గలదు.

'కురఆన్' నందలి పై ప్రమాణ వాక్యములను గమనించి ముస్లిమ్ పండితులగు మహమ్మద్ ఇమాదుద్దీన్, అక్బరుహక్కు, అబ్దుల్ హక్ (ఎం.ఏ. పి. హెచ్. డి.), లాల్ దీన్ మొదలగు వారెందరో క్రీస్తు తమ రక్షకునిగా విశ్వసించిరి.

"ఈసామసీహ్" సర్వశక్తుడగు దేవునిలో నుండియే వచ్చెను గనుక ఆయన 'అల్ మసీ' యనబడెను అని 'బైజావి'యను ముస్లిము పండితుడనెను.

స్వామి దయానంద సరస్వతి "సత్యార్థ ప్రకాశము" యను గ్రంథములో సప్తమ సముల్లాసమునందు 'ఈశ్వరావతార నిషేధము' యను అంశమును వివరించుచు నిటుల వ్రాసిరి—

"ఆకాశము వెలుపలికి రాదు; లోపలికి బోదు, అట్లే పరమాత్మయు అనంతుడును, సర్వవ్యాపకుడు నగుటచే నతడు వచ్చుట కాని, పోవుటకాని యెన్నటికిని తటస్థించదు. ఈ రాకపోకలు వస్తువు లేని చోట కలుగును, పరమేశ్వరుడెక్కడ నుండియో వచ్చుటకు గర్భమందు వ్యాపకుడై యుండలేదా? లోపలినుండి వెలుపటకు వెలుపల నుండలేదా? ఈశ్వరుని విషయమందు విద్యా విహీనులు తప్ప మరెవ్వరను ఇట్లు చెప్పలేరు.... కాన యేసు.... ఈశ్వరుని అవతారము కారు" (24',248 పుటలు)

జవాబు :— మహదాకాశమే ఘట, మఠ, ఆదినుపాధులను బట్టి ఘట (కుండ) ఆకాశమనియు, మఠాకాశమనియు వెవ్వేరుగా గోచరమగును, కాని వాస్తవముగా నగంతయు నొక్కటే ఆకాశమే. అటులే దేవుడు అవతారమందు శరీరధారి యగుటచే వేరుగానున్నను ఆయన దైవత్వమునకు లోటులేదు. ఇక "ఆకాశము లోపలికి బోదు" యను మాట నిజమగునేని అయ్యది కుండలో నెట్లుండగలిగెను? ఉండుట సాధ్యమే. అటులే సర్వత్ర వ్యాపకుడై యున్న దేవుడు భక్తుని హృదయమందుండుటయు సాధ్యమే అఖండిత బ్రహ్మము ఖండిత జీవులలో నుండుట సాధ్యమని యంగీకరింతుమేని ఆయన శరీర దారిగా యవతరించుట ఏల సాధ్యము కాదు? విజ్ఞాన శాస్త్రము మీ విషయమును స్థిరపరచుచున్నది; చూడుడు 'మైక్రోఫోన్' అను యంత్రము నొద్దనుండి విద్యుత్తరంగముల ద్వారా సర్వ లోకమునందు వ్యాపించిన శబ్దము కోట్ల కొలది 'రిసీవర్స్'లలో అవతరించి స్పష్టముగ మనకు వినిపించుటలేదా?

ఏకదేశీయ వస్తువగు 'టెలివిజన్'లో మాటలాడు వ్యక్తి యొక్క రూపము, మాటలను మనము దర్శించి వినుటలేదా? ఒక స్థలమునుండి సర్వత్ర వ్యాపించుచున్న శబ్దము మరల ఏక దేశీయమై మన రేడియో లోకి దిగుట సాధ్యమగుచున్న రీతిగా దేవుడు ఒకే సమయమున పరలోకములో నుండగలడు. భువిపై నవతరింపగలడు, అంతట నుండగలడు ఇక దేవుని కవతారము కలదని నమ్మువారందరు విద్యాహీనులని చెప్పుట గొప్ప పొరబాటు సుమా!

మం॥ తదేజతి తన్నైజతి తద్దూరే తద్వన్తికే।
తదన్తరస్య సర్వస్య తదు సర్వస్యాస్య బాహ్యతః॥
(యజుర్వేదం 40 అ. 5 మం)

ఏ మనుజుడు 'జడచేతనముల'ను సంపూర్ణ పదార్థములను పరమేశ్వరుని యందును అట్టి పరమేశ్వరుని పదార్థముల యందును జూచుచున్నాడో అతడు నిందితుడుకాడు అటులని విగ్రహారాధన దోషము కాదని చెప్పరాదు. ఎందుకనగా, యజుర్వేదమందే "నతస్య ప్రతిమాస్తి" అతనికి ప్రతిమ (బొమ్మ) లేదని వ్రాయబడెను. దేవుడు లోకమందు వ్యాపించి యున్నను ఆయన లోకమునకు వేరై యున్నాడని చెప్పగలము. పాపుల హృదయములలో పరమాత్మ నివసింపడు. కాని భక్తుల హృదయ కమలములందు ఆసీనుడై యుండ గలడు.

దేవుని కవతారమున్నదని కొన్ని ఆర్షేయములందు వ్రాయబడి యుండుటను పరిశీలింతము —

తైత్తిరీయోపనిషత్తు, నారాయణానువాకము, 5వ మంత్రమందు ఇటుల గలదు —

మం॥ ప్రజాపతిశ్చరతి గర్భే అంతః అజాయ
మానోబహుధా విజాయతే, తస్యధీరాః
పరిజానన్తి యోనిమ్

అనగా, ప్రజాపతియగు పరమేశ్వరుడు బ్రహ్మాండము యొక్క లోపల చరించుచున్నాడు. ఆతడు పుట్టకపోయినను అనేక విధములుగా విశేషముగ పుట్టుచున్నాడు. ఆతని యొక్క జగత్కారమగు రూపమును బుద్ధిమంతులు ఎరుంగుచున్నారు.

భగవద్గీతయందలి జ్ఞానయోగమునగల 8వ శ్లోకములో "ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" ధర్మ సంస్థాపనకై ప్రతి యుగమందును పుట్టుచుందునని గీతాకారుడు చెప్పుచున్నాడు.

"ది 8-6-1895న శ్రీ వివేకానంద స్వామి సహస్ర ద్వీపము (Thousand Island Park) నందు తన శిష్య బృందమునకు నాటి యుదయమున బైబిలు తీసికొనివచ్చి యోహాను సువార మొదటి అధ్యాయమును చదివి యిట్లు చెప్పిరి.

ఆదిన శబ్దము. అది దేవుని యొద్ద యుండెను. శబ్దమే దేవుడు బ్రహ్మ శక్తికావున హిందువులు దీనిని బ్రహ్మ రూపమనియు జెప్పుదురు. I కొరింధీ 1:24.... బ్రహ్మము యొక్క ప్రత్యేక స్వరూపమగు క్రీస్తు ఇట్టివాడని తెలిసికొన బడుచున్నాడు. బ్రహ్మమో అగ్రాహ్యము. ఇంద్రియాతీతము పరమ పితను మనము తెలిసికొనజాలము. పరమ పుత్రుని మాత్రమే తెలిసికొన గలము. మానవచ్ఛాయా మూలమున క్రీస్తు ఇట్టివాడని తెలిసికొన బడుచున్నాడు. బ్రహ్మమో అగ్రహ్యము. ఇంద్రియాతీతము పరమ పితను మనము తెలిసికొనజాలము. పరమ పుత్రుని మాత్రమే తెలికొన గలము. మానవచ్ఛాయా మూలమున క్రీస్తు మూలమున మాత్రమే బ్రహ్మను గాంచగలము.

యోహాను సువార్తయందలి మొదటి ఐదు అధ్యాయములయందు క్రైస్తవ మతసారమంతయు ఇమిడియున్నది అందు ప్రతి వాక్యమును

మహోత్తమ తత్వగర్భితమై యలరారు చున్నది. "లోకపాపములను హరించుచున్నాడు" 1 అ. 29వ అను వాక్యమునకు మనము పరిపూర్ణులమగు మార్గమును క్రీస్తు మనకు జూపును అని యర్థము. మానవునకు దానితత్వమును ప్రకటించు నిమిత్తము బ్రహ్మము క్రీస్తు యయ్యెను.

త్రిమూర్త్యాత్మకముగా భావింపబడు క్రీస్తు మనకు అతీతుడు; ఏకాత్మకముగా భావిపబడెడు క్రీస్తు కేవల నైతిక పురుషుడు. కావున వీరిరువురును కూడ మనకు తోడ్పడజాలరు. భగవదవతారమూర్తియగు క్రీస్తు – తన దైవత్వమును మరచి యుండని క్రీస్తు మనకు తోడ్పడగలడు; అతనియందెట్టి అపరిపూర్ణతయు లోపమును గానరావు."

(ప్రబోధరత్నాకరము, అవతారతత్వము, 1–3 పుటలలో) "అవతారమున పరమాత్మ తానే మానవుడుగ పుట్టును." అని శ్రీ కోచాచలం శ్రీనివాసరావుగారు M.A.L.L.B. గీతా విమర్శలో వ్రాసిరి.

ప్రశ్న :– తన దైవత్వమునుగూర్చి క్రీస్తు ప్రస్తావించెనా? లేక ఆయననుగూర్చి యితరులు మాత్రమే దేవుడని వ్రాసిరా?

జవాబు:– స్వామీ వివేకానందుని సాక్ష్యములోనే క్రీస్తు తన దైవత్వమును మరువలేదనియు ఆయన భగవదవతార మూర్తియనియు తెలియజేయ బడెను. అయినను క్రీస్తు తన దైవత్వమునుగూర్చి నాటి యూదులతో ప్రస్తావించినట్లు సువార్త గ్రంథములు సాక్ష్యమిచ్చుట గమనింతము–

ఆయన విశ్రాంతి దినాచారమును మీరుట మాత్రమే గాక, దేవుడు తన స్వంత తండ్రియనిచెప్పి, తనను దేవునితో సమానునిగా

చేసికొనెను గనుక ఇందు నిమిత్తమును యూదులు ఆయనను చంప వలెనని మరియెక్కువగా ప్రయత్నము చేసిరి." యోహాను 5:18.

యేసు వారితో – ఏ క్రియ నిమిత్తమునన్ను రాళ్ళతో కొట్టుదు రని వారినడిగెను. అందుకు యూదులు – నీవు మనుషుడవై యుండి దేవుడనని చెప్పుకొనుచున్నావు గనుక దేవదూషణ చేసినందుకే నిన్ను రాళ్ళతో కొట్టుదుముగాని, మంచి క్రియలు చేసినందుకు కాదని ఆయ నతో చెప్పిరి." యోహాను 10:33.

"ఒకప్పుడాయన (క్రీస్తు) – మీరు క్రిందివారు, నేను పైనుండు వాడను; మీరు ఈలోక సంబంధులు, నేను యీ లోక సంబంధుడను కాను.... నేను ఆయన (దేవుడ) నని మీరు విశ్వసింపని యెడల మీరు మీ పాపములోనేయుండి చనిపోవుదురని వారితో చెప్పెను." యోహాను 8:23,24.

"ఇదిగో నేను మీయొద్దకు ప్రవక్తలను, జ్ఞానులను, శాస్త్రులను పంపుచున్నాను. మీరు వారిలో కొందరిని చంపి సిలువవేయుదురు కొందరిని కొరడాలతోకొట్టి తరుముదురు." మత్తయి 23:34.

"మొదటివాడను కడవటి వాడను నేనే వర్తమాన భూతభవిష్య త్కాలములలో ఉండువాడను నేనే, అని సర్వాధికారియు దేవుడునగు ప్రభువు సెలవిచ్చుచున్నాడు." ప్రకటన 1:8.

ప్రశ్న :– యేసుక్రీస్తు ఈ లోకములో ఎందుకు అవతరించెను? దుష్టులను శిక్షించి భక్తులను రక్షించుటకే అవతరించెనా?

జవాబు:- దుష్టులగు "పాపులను రక్షించుటకు యేసు క్రీస్తు ఈ లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మదగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమునై యున్నది." 1 తిమోతి 1:15.

"ఏ భేదమును లేదు అందరును పాపముచేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు కాగా నమ్మువారు క్రీస్తుయేసు నందలి విమోచనము ద్వారా నిర్హేతుకముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు " రోమా 3:23,24.

జలప్రవాహమునగాని, బావిలో గాని పడి మునిగి పోవుచున్న వానిని రక్షించుటకే నేర్పరియగు ఒకరు దిగవలసియున్నది; కాని వానిని చంపుటకై దిగవలసిన పనిలేదుగదా? కావున పాపకూపమందు జిక్కిన మానవాళిని బ్రోచుటకై శబ్దబ్రహ్మయగు క్రీస్తు ఈ భూతలమందు అవతరించెను.

"ధర్మోరక్షితి రక్షతః" జీవులను రక్షించునది ఆత్మ ధర్మము గనుక అది ధర్మలక్షణములందును యత్యుత్తమమైనది. ఆత్మ ధర్మము ధర్మముగనే భావింపవలెను. లౌకిక ధర్మార్థమైయనుటకన్న ఆత్మ ధర్మోద్ధతికై భగవంతుడు ఆకారమును ధరించి భూమియందవతరించునని చెప్పుట నసుంజసము. కేవలం బ్రహ్మతత్వము రూపు ధరించి వచ్చినదానిని అవతారమందుము" అని శ్రీ అన్నాప్రగడ లక్ష్మీ నారాయణ ప్రభుత్వ కళాశాల, విజయవాడ దీ. 25-2-1996వ ఆంధ్ర పత్రిక 4వ పుటలో వ్రాసిరి.

యేసు - "రోగులకేగాని, ఆరోగ్యముగల వారికి వైద్యుడక్కర లేదు; నేను పాపులనే పిలువ వచ్చితిని గాని, నీతిమంతులను పిలువ రాలేదని వారితో చెప్పెను " మార్కు 2:17.

శ్లో॥ పరిత్రాణాయ సాధూనాం, వినాశాయ చదుష్కృతాం
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే॥

అనగా, సాధువులను రక్షించుటకును, దుష్టులను, నాశనము చేయుటకును' ధర్మమును స్థాపించుటకును నేను ప్రతి యుగమందును పుట్టుచున్నాను యని గీతాకారుడు చెప్పెను. భగవద్గీత, జ్ఞాన యోగం, ৪ శ్లో॥

పై వాక్యముల ప్రకారము జరుగునేని అందరును పాపులగుటచే శిక్షయగు నరకమున ప్రవేశింపవలసియున్నది. ఇక వారి ఆత్మలను రక్షించుటెట్లు?

ప్రశ్న :— మానవులందరు పాపులని బైబిలులో గలదు; కాని హిందూమత గ్రంథములలో గలదా?

జవాబు :— లేకేమి? అనేక గ్రంథములలో వ్రాయబడెను.
1. ఋగ్వేదము, ప్రథమమండలం, ౬వ అనువాకము, 24వ సూక్తము 257వ ఋక్కునందు వ్రాయబడిన రీతిగా ఆర్యులు యిటులప్రార్థించిరి—

మం॥ అవతే హేళో వరుణ నమోభిరవ యజ్ఞేభిరీ మహేహవిర్భిః॥
క్షయన్నస్మభ్య మసుర ప్రచేత రాజన్నేనాంసి శిశ్రధకృతాని॥

భావము:— ఓ రాజగు వరుణా! నీ కోపమును నమస్కారములలో బోగొట్టుకొనుచున్నాము. యజ్ఞముల చేతను హవిస్సులచేతను బోగొట్టుకొనుచున్నాము. అనిష్టమును దొలగించునట్టి అధికప్రజ్ఞ గలయో వరుణా? మా కొరకిచట నివసించుచు మేము చేసిన పాపములను వదలించుము.

2. మనుస్మృతి ద్వితీయాధ్యాయమందు -

శ్లో॥ ఇంద్రియాణాం చసర్వేషాంయద్యేకం క్షరతీంద్రియమ్।
తేనాస్యక్షరతి ప్రజ్ఞాద్రుతేః పాదాది ఓదకమ్॥ 99॥

అనగా - తోలుసంచిలోని నీరంతయు ఒక కాలు కట్టు విప్పి నంతనే కారిపోయిన రీతి ఇంద్రియములలో నొక యింద్రియము విష యాసక్తమైన యెడల అన్ని యింద్రియముల సంబంధమైన బుద్ధివ్యవస్థ లేక పాడైపోవును.

3. దేవీ భాగవతము, సప్తమస్కంధము 10 అధ్యాయములో -

శ్లో॥ పాపంకరోతి మనుజస్తథా దేవాదయోపిచ
తదానారాయణో రాజన్నరశ్చ ధర్మజావుభౌ,
జాతౌ కృష్ణార్జునే కామంశౌ నారాయణస్యసౌ
పురాణ పీఠికేయం వైమునిభిః పరికీర్తితా॥

తాత్పర్యము:- ఓరాజా! మనుష్యుడు పాపముచేయు చున్నాడు. ఆలాగే దేవతలును పాపము చేయుచున్నారు. ధర్ముని పుత్రులగు నారాయణుడు. నరుడు యను ఋషులును అటులే పాపము చేసినందున వారు నారాయణుని అంశవలన కృష్ణార్జునులయి పుట్టిరి. ఇది మును లచే చెప్పబడిన పురాణ పీఠికయందున్నది; యని వ్యాసమహర్షి చెప్పెను.

4. శ్రీరంగ మహాత్మ్యము 7వ అధ్యాయములో -

"కామక్రోధ వశాస్సర్వే దేవర్షిన్ పితృమానవాః" యని గలదు. అనగా - సమస్త దేవతలను, పితృదేవతలను, మానవులును కామ క్రోధములకు వశులైనవారేయని వ్రాయబడెను.

5 హేమాద్రి ప్రాయశ్చిత్త కాండలో మహాసంకల్పము నందు వ్రాయబడిన దేమనగా—

శ్లో॥ జాగ్రత్స్వప్న సుషుప్త వస్థాను, జ్ఞానతో
జ్ఞాతశ్చకామతో కామతః స్వతః పరప్రేరణ
యావాసమ్భావితానాం సర్వేషాం పాపానామిమ
పనోదనార్థం ఇష్టదేవతా ప్రీత్యర్థమ్.

తా॥ సమస్త మానవులు జాగ్రతావస్థ, స్వప్నావస్థ, సుషుప్త్యావస్థలయందును, జ్ఞానమువలన గాని, అజ్ఞానమువలన గాని, కోరికచేత గాని, కోరిక లేకుండాగానే నానా విధములైన పావములు చేసి వాటిని బాపుకొనటకై ఇష్టదేవతలను ప్రార్థించు చున్నారు.

కావుననే భారతీయులిట్లు ప్రార్థించుట గమనార్హము—

"పాపోహం. పాపకర్మాహం, పాపాత్మా. పాపసంభవః త్రాహి మాం కృపయాదేవా! శరణాగతివత్సలా! పాపీనాం అహమేవాగ్రే, దయాటునాంత్వమగ్రణీః తస్మాత్ కారుణ్యభావేన రక్షరక్ష పరమేశ్వరా! దయనియోమ ధన్యోస్మి తవకో అత్ర జగత్రయే."

తా॥ ఓ దేవా! నేను పాపిని, పావము చేయు చున్నాను, పాపాత్ముడను; నేను పావమునందే పుట్టితిని కాబట్టి నీ శరణు జొచ్చు చున్నాను. నేను పాపులలో మొదటివాడను; నీవు దయగల వారిలో అగ్రగణ్యుడవు. కావున నీ కరుణ భావముచేత ఓ పరమేశ్వరా! నన్ను రక్షింపుము. ముల్లోకములందు నీ యెదుట నేను రక్షింపబడవలసిన వాడను.

క్రీస్తు యిట్లనెను - నేను లోకమునకు తీర్పుతీర్చుటకు రాలేదు; గాని, లోకమును రక్షించుటకే వచ్చితిని"

మరియు ఆయన ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా! నా యొద్దకురండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును." మత్తయి 11:28.

ప్రశ్న :- పాపుల క్రీస్తునెట్లు రక్షించును ?

జవాబు :- రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదు. హెబ్రీ 9:22 కనక ఆయనే యాగపశువుగా తనను తానే వారికి సమర్పించుకొని మహాయజ్ఞమును జేసెను. అదియే ఆయన సిలువ మరణపునరుత్థాన రహస్యము. 'లౌకిక కోపాయ బోధకత్వం' అనగా ఈ లోక సామాన్యమునకు తెలియని యుపాయలను తెలియజేయుట వేదలక్షణము. యాగశబ్దమునకు కర్మయేయని అర్థము.

పూర్వకాలమందు ఆర్యులు పాపప్రాయశ్చిత్తార్థమై నరమేధ, గోమేధ, అజామేధ, అశ్వమేధాది యజ్ఞములు చేయుచుండిరని అర్షేయములు సాక్ష్యమిచ్చుచున్నవి.

సృష్టికర్త యగమ విధుల నేర్పరచెను యాగమాచరణ సహాయమున ప్రపంచముద్భవించెను. ఆ శక్తి సహాయము ప్రపంచము నిలిచినది. ప్రపంచముయొక్క గర్భమే యాగమ విదియని ఆర్యులు నమ్మిరి.

భగవద్గీత మూడవ అధ్యాయములో-

శ్లో॥ సహయజ్ఞాః ప్రజాసృష్ట్వా పురోవాచ ప్రజాపతిః అనేన ప్రస విష్యధ్వమే షవో స్త్విష్టకామధుక్ సర్వేప్యేతే యజ్ఞక్ష పితకల్మషాః

యజ్ఞశిష్టామృత భుజోయాన్తి బ్రహ్మస్సనాతనమ్ నాయంలోకోస్త్య యజ్ఞ స్యకుతోన్యః కురుసత్తమా?

అనగా – యజ్ఞములు ఆదియందే ప్రజాపతి వలన ప్రజలతో కూడ సృజింపబడి సమస్తమైన కోరికలను యిచ్చుచున్నది. యజ్ఞముల వలన పాపక్షమనుబొంది శాశ్వత బ్రహ్మలోకమును పొందవచ్చును. ఓ కురుశ్రేష్ఠుడా! అవిలేని వారికి యిహలోకమెట్లుండును ?

కాన పూర్వకాలమందు ఆర్యులేమి? అనార్యులేమి? యూదులేమి సనాతన జాతులన్నియు ఆయా రక్త బలుల నాచరించుచు అవి తాత్కాలికములనియు సృష్టికర్తానే యజ్ఞపశువుగా యవతరించి సమస్త మానవుల పాపప్రాయశ్చిత్తార్థమైన మహాయజ్ఞము నొకదానిని చేయగలడనియు విశ్వసించిరి.

ఆయా బలులు రాబోవునాటి ఛాయయేగాని నిజస్వరూపము క్రీస్తుయగు ప్రజాపతితోనే యున్నదని సత్యవేదమగు బైబిలు సాక్ష్య మిచ్చుచున్నది. చూడుడు – "ఇవి రాబోవు వాటి ఛాయయేగాని, నిజ స్వరూపము క్రీస్తులో యున్నది." కొలస్సై 2:17.

"అశ్వమేధ నరమేధాది యజ్ఞములు"యను పుస్తకమునందు కీ॥ శే॥ శ్రీ కోలాచలం శ్రీనివాసరావు, ఎం ఎ యల్. యల్ బి. గారిటుల వ్రాసిరి –

తైత్తిరీయారణ్యకములో - మృత్యుదేవలో! జనములను నశించి జేయుదున"ని యున్నది ప్రపంచ సృష్టికర్త పురుషరూపమున తనను తాను బలిగా నిడుకొనుటయే ఈ యాగమ రహస్యము. దైవరూపమున నున్న పురుషుడు అప్పటికి నమృతత్వము లేని దైవములకు ఆర్యులకు

గాను అర్ధమర్త్య దేహమును, నర్ధఅమర్త దేహమును ధరించి మర్త్య దేహమును బలిగా నిడెను.

శతపథ బ్రాహ్మణములో - "భూతకోటి క్షేమమునకుగాను సృష్టికర్త తాను బలిపశువయ్యెననియున్నది. అనగా ప్రపంచము వారిరాశియై నిలిచి నశించుకాలమున పురుషుడు ప్రపంచోద్ధారకుడై యాగమ విధిచే తననుతాను బలిగా నిడుకొని సర్వమునందు తాను వ్యాపించి ప్రపంచమును రక్షించెను ఇదేధర్మమును బైబిలు కూడ స్థాపించుచున్నది. అందరికిగాను నొక్కడు (క్రీస్తు) మృతినొందుటచే అందరు మృతినొందినట్టని, ఆయన జీవించుటచే అందరు ఆయనలో జీవించినట్టని వ్రాయబడెను. (2వ కొరింథీ 5;14,15) అందరిని పాప విముక్తులజేసి రక్షించుటకై పురుషుడు ఒకడు తన దేహమును బలిగ నర్పించుకొనెనని హిందువుల సిద్ధాంతము. ఈ పురుష మేధ రహస్యమే క్రీస్తు మరణ పునరుత్థాన వృత్తాంతమును సైతము స్థిరపరచుచు పురాతన కాలమునుండియు జనులు ఈ విధిని నమ్మి యుండిరనునది తెలపును."

గొప్ప విద్వాంసుడును పరిశుద్ధుడునైన పౌలు యిట్లు వ్రాసెను— "లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి పొందెను. సమాధిచేయబడెను. లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను." (1 కొరింథీ 15:3,5)

క్రీస్తు స్వయముగా చెప్పినదేమనగా – "లేఖనముల యందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు. అవేనన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి యోహాను 5:39. నేనే మార్గమును జీవమును సత్యమునై యున్నాను. 14:6. మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను గూర్చి

వ్రాయబడినవన్నియు నెరవేరవలెనని నేను మీతో చెప్పిన మాటలు నెరవేరినవని వారితో చెప్పెను. అప్పుడు వారు లేఖనములు గ్రహించునట్లుగా ఆయన వారి మనస్సును తెరచెను – క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలోనుండి లేచుననియు యెరూషలేము మొదలుకొని సమస్త జనులలో ఆయన పేరట మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది ఈ సంగతులకు మీరే సాక్షులు." లూకా 4.44-47.

"క్రైస్తవత్వానికి ఒక సవాలు" అను కరపత్రికలో స్వామి శ్రద్ధానంద సరస్వతి స్వాములవారు యిటుల ప్రశ్నించిరి –

"క్రైస్తవుల విశ్వాసముననుసరించి ఆదాము హవ్వల సంతతి యగు స్త్రీ పురుషులంతా పాపాత్ములే అనుకొందాము. అయితే యిది సృష్టికర్తయొక్క బుద్ధి, దైవత్వములకు కళంకముకాదా ? కుమ్మరి వానిచే నిర్మాణమైన కుండలన్నియు ఓటివే అగుచో దోషము కుమ్మరిదే కాకుండునా ?"

జవాబు :– దేవుడు ఓటికుండలను కుమ్మరి చేసినట్లు మానవులను సృజింపలేదు. చూడుడు – "దేవుడు నరులను యథార్థవంతులనుగా పుట్టించెను; గాని, వారు వివిధ తంత్రములను కల్పించుకొనియున్నారు." ప్రసంగి 7:29.

"ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను." రోమా

5:12 కనుక యిందు దేవుని తప్పు ఎంత మాత్రమును లేదు మానవులే తమ స్వేచ్ఛానుసారముగా అవిధేయులై పాపములు చేయుచున్నారు.

శ్రీ శ్రద్ధానంద స్వాములవారి మరియొక సవాలునుపరిశీలింతము. వారు వ్రాసినదేమనగా –

"పోనీ భగవంతుడు మానవాళిని చూచి జాలిపడి, ఏసుక్రీస్తును వారి విముక్తి కంపినాడనుకొన్నను, ఈ రక్షకుని పంపుటలో దేవుడు వేలకు వేల సంవత్సరములెందుకు జాగుచేసినాడట! నాటికి పాపాత్ము లని చెప్పబడు కోట్లాది స్త్రీ పురుషులు ఇందువలన శాశ్వతముగా నర కము పాలైరిగదా? దేవునికిది న్యాయమా ?

జవాబు :– "దేవునికి పక్షపాతములేదు. ధర్మశాస్త్రము లేక పాపము చేసిన వారందరు ధర్మశాస్త్రము లేకయే నశించెదరు; ధర్మ శాస్త్రము కలిగిన వారై పాపము చేసినవారందరు ధర్మశాస్త్రాను సారముగ తీర్పునొందుదురు .... ధర్మశాస్త్రము లేని అన్యజనులు స్వాభావికముగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను చేసినచో వారు ధర్మశాస్త్రములేని వారైనను తమకుతామే ధర్మశాస్త్రమైనట్టు న్నారు. అట్టివారి మనస్సాక్షి కూడ సాక్ష్యమిచ్చుచుండగను వారి తలంపులు ఒకదానిమీద ఒకటి తప్పు మోపుచు లేక తప్పులేదని చెప్పు చుండగను, ధర్మశాస్త్రసారము తమ హృదయములందు వ్రాయబడినట్టు చూపుచున్నారు. దేవుడు నా సువార్త ప్రకారము మనుష్యుల రహస్య ములను విమర్శించు దినమందు ఈలాగువ జరుగును." (రోమా 2:11-16)

క్రీస్తు జగత్తు పునాది వేయబడక మునుపే నియమింపబడెను. 1 పేతురు 1:20 లోకము పుట్టుటకు పూర్వమే ఆయన యజ్ఞపశువుగా మానసిక యాగము చేసెను. ప్రకటన 13:9. విరిగినలిగిన మనస్సే

దేవునికిష్టమైన బలి కీర్తన 51:17 రక్తము చిందింపకుండ పాప క్షమా పణ కలుగదు. హెబ్రీ 9:22. ఆదాము హవ్వలు పాపము చేసినప్పుడు వారి పాపప్రాయశ్చిత్తార్థమై బలి జరిగెను.

పై వాక్యముల భావమేమనగా-భవిష్యత్ జ్ఞానియగు దేవుడు మానవ స్వేచ్ఛకు భంగము కలుగని విధముగా పాపులు కానున్న మానవజాతి నిమిత్తమై వారి పాపపరిహార కర్తయగు క్రీస్తును నియ మించెను. ఆయన మానసిన యాగమును జగదుత్పత్తికి పూర్వమే జరిగించినను యుక్త కాలము వచ్చువరకు తాత్కాలిక బలులు మాన వులు చేయుచూ తమ పాపములకు ప్రాయశ్చిత్తమును బొందుచుండిరి. విరిగినలిగిన మనస్సుతోను, రక్తప్రోక్షణముతోను ఆర్యులేమి, యూదులేమి పాపపరిహారమును బొందుచుండిరి. కాని వారు సంపూర్ణ సిద్ధి పొందువరకు చనిపోయిన తదుపరి అధోలోక మగు పరదైసులో నుండిరి. వారు ఆచరించిన పశుబలులు లోక రక్షణార్థమై మహా యజ్ఞమును చేయనైయున్న క్రీస్తు బలికి సాదృశ్యములై యుండెను, కొలస్సై 2:17 కాని, యేసు భూలోకమున అవతరించిన సిలువపై మానవులందరి విమోచన క్రయ ధనముగా తన ప్రాణమును బెట్టి తన రక్తమును చిందించి చనిపోయి అధోలోకములోనున్న ప్రాచీనుల ఆత్మలను సూక్ష్మ దేహముతో దర్శించి వారితో మాటలాడి ఆయన ఆరోహణమైనప్పుడు వారిని తనతోబాటు వెంటబెట్టుకొని ఊర్ధ్వ లోకమగు పరలోకమునకు జేర్చెను. బైబిలును బాగుగా పరిశీలించిన వారికి ఈ విషయము తెలియగలదు. ఎఫెసీ 4:8,9.

కావున దేవునికి పక్షపాతము లేదనియు ఆయన రక్షణ సంకల్పమునననుసరించియే సమస్తము జరిగినదనియు చెప్పగలము.

స్వాములవారి మరియొక విమర్శనను గాంచుడు అదేమనగా— “మానవులందరు పాపులని భావించు మూలసిద్ధాంతము వారినందరిని సృజించిన దేవునికే కళంకము.” (6వ పుటలో)

జవాబు :— కర్మమొనర్చుటయందు జీవుడు స్వతంత్రుడు గనుక పాపము చేయగలడు. “ఏ భేదములేదు; అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. కాగా నమ్మువారు క్రీస్తునందలి విమోచము ద్వారా నీతిమంతులని తీర్చబడుచున్నారు.” రోమా 3:23,24. కాబట్టి దేవునికి కళంకము లేదు.

ప్రశ్న :— గౌతమబుద్ధుడు దేవుడా? బౌద్ధమత సారాంశమేమి?

జవాబు :— పురాణ పురుషుడగు బుద్ధుడు వేరు, చరిత్ర బుద్ధుడు వేరు. విష్ణావతారమగు బుద్ధునిగూర్చి ‘దశావతార చరిత్రయందు’ 6వ అశ్వాసములో—త్రిపుర దానవులైన తారకాక్ష, కమలాక్ష, విద్యున్మాలి యనువారు ధర్మపరాయణులైయుండిరి. వారి స్త్రీలును పతివ్రతలై యుండగా విష్ణువు బుద్ధరూపముతో అక్కడికి వెళ్ళి, వారికి దుర్బోధలను జేసి వేదాచార్యములను జ్ఞానసత్కార్యములను పాడుజేసెనని వ్రాయబడియున్నది బుద్ధుడు వారితో చెప్పినదేమనగా—

తే॥ గీ॥ అప్పుకాడైన దొంగలియైన లెస్స
జిహ్వకింపైన దాని భుజింపవలయు
కంటికింపైన కాంతల గలయవలయు
బ్రతుకు దినముల మోక్షంబు వెతుకనేల?

కావున పురాణబుద్ధుడు బుద్ధిహీనముగ మంచివారిని పాడు చేయువాడని తెలిసికొంటిమి.

ఇక చరిత్ర పురుషుడగు బుద్ధుడు క్రీ॥పూ॥ 550 సంవత్సరముల నాడు ప్రస్తుత నేపాలు దేశమందు కపిలవస్తులో జన్మించెను. అతని తండ్రి శుద్ధోదనుడు, తల్లి మాయాదేవి భార్య యశోధర, కుమారుడు రాహుల్. గౌతమ బుద్ధుడు లోకరీతిగ చాలామంచివాడైనను అతడును జన్మతః పాపియే, కనుక ఆయన దేవుడు కాడు. బౌద్ధమతములో కోట్లకొలది ప్రజలున్నారు. గౌతమ బుద్ధుని నాలుగు సూత్రము లేవనగా— 1) జీవితము వ్యధాభరితము. 2) స్వార్ధమే వ్యధకు దారి తీయును. 3) స్వార్థమును జయించుట సాధ్యమే 4) స్వార్థమును జయించుటకు అష్టప్రాతిపదికలు గలవు. అవేవనగా — 1) మానవుని అశాశ్వతజ్ఞానము, 2) త్యాగము, 3) మృదుభాషణము 4) సత్కర్మ, 5) పరిశుద్ధ జీవితము, 6) చెడుగును ఎదుర్కొనుటకై ఉత్తమ పద్ధతులను అవలంభించుట, 7) మానసిక స్వాస్థ్యము, 8) ధ్యానముద్ర.

సంకల్ప బలమునకు ఆలోచనాశక్తి, విస్తరణకు ధ్యాన ముద్ర ఉపయోగపడునని బుద్ధుడు స్పష్టపరచెను. మానవుని పవిత్రుని చేయుటకై ఆయన సూచించిన అష్టవిధ సూత్రములు యివే. అయితే మనుజుడు స్వాభావికముగా అంతరంగమందు పాపనైజము గలవాడగుటచే పై సూత్రములు (లేక) బుద్ధుని ఉపదేశములు మనుష్యుని పవిత్రునిగా చేయజాలవు. పౌలు భక్తుడిట్లనియె — "మేలైనది చేయువలెనను కోరిక నాకు కలుగుచున్నది గాని, దానిని చేయుట నాకు కలుగుటలేదు నేను చేయగోరు మేలు చేయక, చేయగోరని కీడు చేయుచున్నాను." రోమా 7:18,19. బుద్ధుని ఆదర్శములు గొప్పవే గాని, ఆచరణ యసాధ్యము. అయితే 'వివేక విలాస' మను గ్రంథమందు బౌద్ధుల మతమును గూర్చి యిట్లు వ్రాయబడెను —

"బౌద్ధానాం సగతో దేవో విశ్వంచ క్షణ భంగురమ్
ఆర్యసత్యాఖ్యయా తత్వచతుష్టయ మిదం క్రమాత్॥

అనగా - బౌద్ధుల సుగత దేవుడను బుద్ధభగవానుడు పూజనీయుడైన దేవుడను, క్షణభంగురమగు జగత్తు, ఆర్యులగు స్త్రీ పురుషులు, తత్వముల సంజ్ఞాది ప్రసిద్ధియునను నీ నాలుగు తత్వములు బౌద్ధులకు మంతవ్యములు.

బౌద్ధులలో హీనయాన, మహాయాన యను రెండు శాఖలు గలవు వీరిలో మాధ్యమికులు, యోగాచారులు, సౌత్రాంతికులు, వైభాషికులు అను నాలుగు భేదములు కలవు.

మృగాదుల చర్మము, కమండలము, వెంట్రుకలు గొరిగించుట వల్కల వస్త్రము, 9 గంటలకు పూర్వము భోజనము, ఒంటరిగా నుండకుండుట రక్తవర్ణ వస్త్రధారణము అనునవి బౌద్ధ సాధువుల వేషములు.

బౌద్ధులలో 1) వైభాషికుడు – జ్ఞానముగల అర్థమునే నమ్ముచున్నాడు జ్ఞానము లేనిదాని యస్తిత్వమును సిద్ధపురుషుడంగీకరింపనేరడు.

2) సౌత్రాంతికుడు – జ్ఞానము ప్రత్యక్ష పదార్థములో గలదు; వెలుపల లేదని నమ్ముచున్నాడు.

3) యోగాచారుడు – బుద్ధిని ఆకార సహితముగ, విజ్ఞాన యుక్తముగ నంగీకరించుచున్నాడు.

4) మాధ్యమికుడు – తనలో కేవల పదార్థముల జ్ఞానముననే నమ్ముచున్నాడు; కాని పదార్థముల నంగీకరింపడు పై వానిలో ఏది నిజము?

రాగాది జ్ఞానముల ప్రవాహ రూపమగు వాసనా నాశనము వలననే ముక్తి యమరునని బౌద్ధులు కలుగురు నమ్ముచున్నారు కాని వాసనాశనము అనగా కోర్కెలను నశింపజేయుట యసాధ్యము.

ఒకప్పుడు గౌతమబుద్ధుడు ఇట్లు ప్రవచించెను – "నేను చనిపోయిన తరువాత 500 సంవత్సరములకు ఒక మహా బుద్ధుడు జన్మించును ఆయన వచ్చి అనేక మంది బుద్ధుల మీద తన పునాది వేయును. ఆయన వచ్చినప్పుడు అయనను విశ్వసింపుడు"

పై బుద్ధుని పలుకులు అక్షరముల ప్రాముఖ్యడగు క్రీస్తు సూచించు చున్నవి. అయన బుద్ధుని తరువాత 500 సం॥లకు భూతలమందవద రించి కోట్లకొలది మానవ బుద్ధులపై తన ధర్మపునాది వేసెను.

ఫ్రెంచి నాయకుడగు బోనాపార్టె నెపోలియన్ చెప్పినట్లు క్రీస్తు మానవ హృదయములలోనే తన సామ్రాజ్యమును స్థాపించెను. అది నాశనము కానేరదు; కాబట్టి మనుజులను మార్చి నూతన స్వభావము ననుగ్రహించు క్రీస్తు ద్వారానే బౌద్ధులు సహ ముక్తి పొందగలరని చెప్పగలము.

ప్రశ్న :- దైవత్రిత్వముమన కర్థమగునా?

జవాబు :- రాజమహేంద్రవరము వరకు అఖండ ప్రవాహముగా ప్రవహించిన గోదావరినది ధవళేశ్వరమున కాచల గౌతమి, వసిష్ఠయను శాఖద్వయముగా ప్రవహించు చున్నది. వెవ్వేరు ప్రాంతములలో గల ప్రజల ఉపరోక్త శాఖలను దర్శించి వాటివలన కలుగు ప్రయోజనము లను పొందుచున్నారు నర్సాపురం ప్రాంతీయులు మేము గోదావరిలో స్నానం జేసితిమని చెప్పినప్పుడు, డెల్టా గన్నవరంలోనివారు మేమును గోదావరిలో మునిగి లేచితిమని చెప్పుదురు; అటులే రాజమహేంద్ర

వాసులును సాక్ష్యమిత్తురు. అఖండ గోదావరిని చూడకపోయినను దాని శాఖలను దర్శించినవారు మేము గోదావరిని జూచితిమని చెప్పుటలో తప్పులేదుగదా? కారణమేమన గోదావరిలోనున్న జలము సమాన గుణములతో అంగలి శాఖలందును ప్రవహించుచున్నది.

అటులే తండ్రి, కుమార, పరిశుద్ధాత్మయను దైవ త్రిత్వమందు ఒకే దేవస్వభావమున ముగ్గురు దివ్య వ్యక్తులున్నారని యర్థము. ఇది యొక పరమ రహస్యము.

"పరమ రహస్యమనగా, మన జ్ఞానమునకు మించి పోవునది. మాటలతో వివరింపబడ జాలనిది అర్చ అగస్టీనుగారికి సంభవించిన దానిని మనము జ్ఞప్తికి తెచ్చుకొన్న యెడల మనకు యీ విషయమున ధైర్యము చేకూరును. ఒకనాడు 'అగస్టీను'గారు త్రిత్వైక సర్వేశ్వరుని గూర్చి ప్రజలకు ఏవిధముగా వివరించవలెనా! యని ధ్యానించుచు, సముద్ర తీరమున పచారు చేయుచుండిరి ఆ సమయమున ఒక బాలుడు ఇసుకయందు చిన్న గుంట త్రవ్వి సముద్రపు నీటిని దానిలోనికి తోడుచుండుటను వారు చూచిరి. అంతట ఆయన విస్మయముతో – "నీవు ఏమిచేయుచున్నావు?" అని బాలుని అడగగా, అతడు – "ఈ సముద్రములోని నీటినంతటిని యీ గుంటలోనికి నింప ప్రయత్నించుచున్నా"ననెను అది సాధ్యమగునా? యని అగస్టీనుగారు ఆ బాలునడిగిరి, అంత నా బాలుడు – "ఈ సముద్రములోని నీరు ఈ గుంటలో నెవ్విధముగా నిముడజాలదో అలాగే దేవుని రహస్యములు మానవుని తలలో నిముడజాలవని చెప్పి అంతర్ధానమైపోయెను.

"ఈ రహస్యమును కనుగొనుట అసాధ్యము, దానిని మన జ్ఞాన శక్తి గ్రహింపజాలదు. మాటలచే వర్ణింపలేము...." అని అర్చ అంబ్రోసుగారు చెప్పిరి.

అయినను యీ పరమ రహస్యమును మన విశ్వాసమునకు పునాదియై యున్నది; గావున వీలైనంత వరకు దానిని గూర్చి మనము తెలిసికొనవలెను. "ఈ సత్యమును నిరాకరించినచో (దైవత్వమందలి) రెండవ వ్యక్తి మనుష్యావతార పరమ రహస్యము, మానవ రక్షణము మొదలైనవన్నియు నిలువజాలవని ఒక వేదశాస్త్ర చెప్పియున్నారు."

(యు చిన్నప్పయ్యస్వామి వేదాంతము 87, 88 పుటలు)

బైబిలు నందలి పాతనిబంధన గ్రంథములో సూచనగాను క్రొత్తనిబంధన గ్రంథములో స్పష్టముగాను దైవత్రిత్వమును గూర్చి వ్రాయబడి యుండుటచే అది మనకు బాగుగా నర్థమగుచున్నది

ప్రశ్న:- దేవుడున్నయెడల మనకు ఎందుకు కనబడుటలేదు?

జవాబు:- దీనికి తగిన ప్రత్యుత్తరము 'బైబిలు' లోనే కలదు. "మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను గనుక ఆయన ఆలకింపకున్నాడు." యెషయా 59:2. అయితే "హృదయ శుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు." మత్తయి 5:8.

పై వాక్యముల ప్రకారము మన పాపములు దేవుని ముఖము మనకు కనబడనీయక మరుగుపరచెననియు, అవి తొలగి హృదయశుద్ధి కలిగినయెడల దేవుడు దర్శన మనుగ్రహించుననియు గ్రహింపగలము.

ప్రశ్న:- పాపమనగ నేమి? దాని ఫలిత మేమి?

జవాబు:- పాపముజేయు ప్రతివాడును ఆజ్ఞనతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము. సకల దుర్నీతియు పాపము. 1 యోహాను ౩ : 4; 5 : 17.

"పాపములను తీసివేయుటకై క్రీస్తు ప్రత్యక్షమాయెను; ఆయనయందు పాపమేమియులేదు. (3 : 5) మనము మన పాపములను ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును. 1:9.

"ఆయనయందు నిలిచియుండు వాడెవడును పాపముచేయడు; పాపము చేయువాడెవడును ఆయనను చూడలేదు; ఎరుగనులేదు." 3:6.

"దురాశ గర్భమునుధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమైనదై మరణమును కనును." యాకోబు 1:15.

"లోకములో ఉన్న శరీరాశయు, నేత్రాశయు, జీవపుడంబమును తండ్రియగు దేవునివలన పుట్టినవికావు; అవి లోకసంబంధమైనవే. లోకమును దాని ఆశయు గతించిపోవును గాని, దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును". 1 యోహాను 2:16,17.

పాపమువలన వచ్చు జీతము మరణము. రోమా 6:23 పాపులు అగ్ని గంధకములతో మండు గుండములో పాలు పొందుదురు. ప్రకటన 21:8. నరకమున వారి పురుగు చావదు; అగ్ని ఆరదు. మార్కు 9:48.

ప్రశ్న:- ప్రస్తుత దినములలో ఎవరైనను దేవుని చూచిరా? ఆయన స్వరము వినిరా?

జవాబు:- చూచిరి; ఆయన స్వరము వినిరి ఈ చిన్న పుస్తకములో వారినందరిని గురించి వ్రాయుటకు వలను పడదు. సాక్ష్యార్థమై కొందరి యనుభవముల నిట వ్రాయుచున్నాను గమనించుడు—

1. సాధుసుందరసింగు క్రి. శ. 1889వ సంవత్సరము సెప్టెంబరు నెల 3వ తేదిన పాటియాల సంస్థానమందు (పంజాబు) గల రాంపూరు పట్టణమందు జన్మించిరి. తండ్రిపేరు సర్దార్ షేర్‌సింగ్. ఇతడు ధనవంతుడైనయొక భూస్వామి. సాధుసుందరసింగు తన సిక్కుమతమందు బహు నిష్ఠగలవాడైనను హిందూమత గ్రంథములు పఠించి హైందవ దైవములయెడల అత్యధిక భక్తిగలవాడై క్రైస్తవమత ద్వేషియైయుండెను. క్రి.శ. 1921వ వత్సరము "హిబ్బర్ట్ జనరల్" అను ఆంగ్ల మాసపత్రికలో సుందరసింగ్ తన సాక్ష్యము నిట్లు వెల్లడించెను—

"నేను క్రీస్తు మతమునకు పరమ శత్రువై మిషనెరీలకు విరుద్ధముగ మాటలాడుటయే గాక వారిని హింసించితిని. క్రీస్తు మతమబద్ధమని హిందూమతమే సత్యమని నేను తలంచినందున బైబిలు గ్రంథమును చింపి కాల్చివేసితిని. ఒకనాడు మాతండ్రి యెదుట బైబిలుమీద కిరోసన్ చమురుపోసి తగులబెట్టితిని.... హిందూమతము నాకేమియు ఆదరణ నీయనందు బ్రతుకునందు విరక్తిగలిగి ఆత్మహత్య చేసుకొన నిశ్చయించితిని, ఉదయమున మూడు గంటలకు లేచి, చన్నీళ్ళతో స్నానముచేసి ప్రార్థింప మొదలుపెట్టితిని 'ఒక దేవుడున్నయెడల ఆయన నాకు రక్షణమార్గము చూపవలెను; లేనియెడల రైలుపట్టాల మీద పరుండి ఆత్మహత్య చేసుకొందు' నంటిని.

నాలుగున్నర గంటలవరకు ప్రత్యుత్తరము రాలేదు. అప్పుడు నాగదిలోనికి ప్రకాశమానమైన వెలుగు వచ్చెను. ఆ వెలుగులో ప్రియ రక్షకుడైన క్రీస్తుయొక్క మహిమగల ముఖము కనిపించెను. మేకులతో గాయపరచబడిన తన ఇరు హస్తములను చూపి. ఆయన — 'సుందరసింగ్! నన్నెందుకు హింసించెదవు? నీకొరకు సిలువమీద ప్రాణముపెట్టితిని. లోకమునకు అందువలననే రక్షణ కలుగునని చెప్పెను. నేను వినిన ఆ మాటలు నా హృదయములో మెరుపువలె దూసుకొని పోవగా వెంటనే నాకు పరమానందము కలిగెను. అప్పుడు నేను నిత్యత్వము వఱకు మారిపోతిని.

నాతో మాటలాడిన పిమ్మట క్రీస్తుప్రభువు అదృశ్యుడైనను ఆయన దయచేసిన సమాధానము నాలో ఎన్నటికిని నిలిచెను. ఇది వట్టియూహకాదు. బుద్ధుడుగాని కృష్ణుడుగాని కనుపించితే, నేను వారిని పూజించుచుంటిని గనుక అది భ్రమలేక యూహ కావచ్చును. కాని నేను ద్వేషించుచున్న క్రీస్తు కనిపించుట అద్భుతమే! అది ఆయన సజీవుడైనట్టు ఋజువై యున్నది అది స్వప్నము కానేరదు; ఎందుకనగా, చల్లని నీళ్ళలో స్నానముచేసిన పిమ్మట నెవడును కలలుకనగా, మఱియు స్వప్నము ఎవరి బ్రతుకును మార్చలేదు అది మిథ్యకాదు; యథార్థమే." (సాధుసుందర్ సింగు 163-164 పుటలు)

2. కడపజిల్లా, పులివెందల తాలూకాలోని వెల్లి ల్లి యను గ్రామస్థుడగు శ్రీ నాగిరెడ్డిగారు బాల్యమునుండియు రామభక్తుడైయుండి యొకనాడు పౌలురెడ్డిద్వారా సువార్తవిని, శ్రీరాముడు దేవుడా? యేసు క్రీస్తు దేవుడా? యని ప్రశ్నించుకొని తుదకు రామాలయములోనే శ్రీ రాముని ప్రార్థించి జవాబు పొందజాలక, ఓ యేసూ! నీవు దేవుడైతే నాకు కన్పించి నాతో మాట్లాడుమని వేడినంతనే అతడుండిన గుడిలో వెలుగు ప్రకాశించెను. అప్పుడు క్రీస్తు ప్రభువు ప్రత్యక్షమై నాగిరెడ్డితో మాటలాడెను. శ్రీ నాగిరెడ్డిగారు నేటికిని అనేకులకు సాక్ష్యమిచ్చు చున్నారు.

3. క్రిష్ణాజిల్లా, నూజివీడునందు ప్రస్తుతము కాపురమున్న శ్రీ అళ్ళ పాల్ రెడ్డిగారు కాంగ్రెస్‌పార్టీ సభ్యుడుగానుండి రాజకీయరంగములో బహు వత్సరములు శ్రమపడిరి. నైజాము నందుగల హిందువులు గతదినములలో ముస్లిములవలన బహు బాధలు పడినప్పుడు అచ్చటగల యొక 'పటేల్' హిందువైయుండి ముస్లిములకు తోడ్పడుచున్నాడని విని వాని కుటుంబమును సమూల నాశనము చేయుటకై రామిరెడ్డిగారనబడిన పాల్ రెడ్డిగారు కొందరు అనుచరులతో సాయుధులై వాని కుటుంబమును ముట్టడించిరి. అంతట మెరుపువలె క్రీస్తు ప్రభువు ఆయనకు ప్రత్యక్షమై — "నేను నీకొఱకు నా ప్రాణమిచ్చితి , నీకు నాకొరకు చేయుచున్నదిదియా? యనిగద్దించిరి. రామిరెడ్డిగారు ఆ దర్శనమునకు లోబడినవారై అచ్చటనుండి వెనుదిరిగిరి. అది మొదలాయన తన స్వకీయులచే ద్వేషింపబడి పలు కష్టములకు గురియై యిప్పటికి పౌలురెడ్డిగా పిలువబడుచు తన సాక్ష్యమిచ్చుచున్నారు.

ప్రశ్న:— దేవుడు క్రీస్తు కొందరికి తన దర్శన మనుగ్రహించి యున్నచో బైబిలులో వ్రాయబడిన ప్రకారముగా ఎవడును ఆయనను చూడలేదుగదా? ప్రమాణమిదిగో — "మనుష్యులలో ఎవడును ఆయనను (దేవుని) చూడలేదు; యెవడును చూడనేరడు." 1 తిమో 6:16.

జవాబు:— దైవత్రిత్వములో మొదటివాడగు యెహోవా దేవుని ఎవడును జూడలేని మాట వాస్తవమే. ఎందుకనగా, ఆయన మోషే

ప్రవక్తతో — "నీవు నా ముఖము చూడజాలవు; ఏ నరుడును నన్ను చూచి బ్రతుకడనెను." నిర్గమకాండము 33:20. అయితే దైవత్రిత్వమందున్న రెండవ వ్యక్తియగు క్రీస్తుదేవుని మాత్రమే ప్రాచీన భక్తులేమి, ఆధునిక భక్తులేమి చూచిరి కనుక "మనుష్యులలో ఎవడును ఆయనను చూడలేదు; యెవడును చూడనేరడు" అను వాక్యము యెహోవా దేవుని గూర్చి చెప్పినదై యున్నది.

ప్రశ్న :— అలాగైతే మరియొక బైబిలు వాక్యములో "అబ్రహాము ఎండవేళ గుడారపు ద్వారమందు కూర్చుని యున్నప్పుడు 'యెహోవా' అతనికి కనబడెను," ఆదికాండము 18:1. అని వ్రాయబడనేల? ఏది నిజము?

జవాబు:— క్రీస్తుప్రభువునకు కూడ "యెహోవా"యను నామము కలదు. కావున అబ్రహాముకు పూర్వకాలమందు ప్రత్యక్షమైనది క్రీస్తే సుమా! చూడుడు. యేసుక్రీస్తు యిట్లు మాటలాడెను — "నేను నాతండ్రి నామమున వచ్చియున్నాను" యోహాను 5:43. "అబ్రహాము నాదినము చూతునని మిగుల ఆనందించెను; అదిచూచి సంతోషించెను .... అబ్రహాము పుట్టకమునుపే నేను వున్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను." 8:56-58.

పూర్వకాలమందు ప్రాచీన భక్తులకు దూతగను. నరరూపిగను ప్రత్యక్షమైనవాడు 'యెహోవా' యను నామముగల క్రీస్తుదేవుడు; కాని దైవత్రిత్వములో మొదటివాడగు దేవుడైన యెహోవాకాడు. పాత నిబంధన కాలములో తన నామము 'దూత' యనబడిన క్రీస్తుకు గలదని ఆయనే సెలవిచ్చెను. చూడుడు — "నేను సిద్ధపరచిన చోటుకు నిన్ను రప్పించుటకు ఒక దూతను నీకు ముందుగా పంపుచున్నాను. ఆయన సన్నిధిని జాగ్రత్తగా నుండి ఆయన మాట వినవలెను .... నా నామము ఆయనకున్నది" నిర్గమకాండం 23:20,21. కాబట్టి "ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు; తండ్రి రొమ్ముననున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలు పరచెను." అని వ్రాయబడెను. యోహాను 1 : 18.

క్రీస్తు ప్రభువు ఫిలిప్పుయను శిష్యునితో – "మీరు నన్ను ఎరిగి యుంటే నా తండ్రిని ఎరిగియుందురు; ఆయనను చూచియున్నారని చెప్పెను. అప్పుడు ఫిలిప్పు – ప్రభువా! తండ్రిని (దేవుని) మాకు కనబరచుము, మాకంతేచాలునని ఆయనతో చెప్పగా, యేసు – ఫిలిప్పూ! నేనింతకాలము మీ యొద్ద ఉండినను నీవు నన్ను ఎరుగవా? నన్ను చూచినవాడు తండ్రిని చూచియున్నాడు గనుక తండ్రిని మాకు కనపరచుమని ఎల చెప్పుచున్నావు? తండ్రియందు నేనును నా యందు తండ్రియు ఉన్నామని నీవు నమ్ముటలేదా? .... తండ్రియందు నేనును నా యందు తండ్రియు ఉన్నామని నమ్ముడి; లేదా యీ క్రియల నిమిత్తమైనను నన్ను నమ్ముడి." (యోహాను 14:7-11) అని చెప్పెను.

పరిశుద్ధ గ్రంథమగు బైబిలునందలి పై వాక్యముల ప్రకారము దేవుని వారు చూచిరనియు ఆయన దైవత్రిత్వములో ఎవడును చూడ లేదనియు గ్రహించితిమి. కావున వారు అయనను చూడలేదని వ్రాయ బడిన వాక్యములు యోహోవాకు చెందినవనియు ఆయనను చూచిరి యను వాక్యమును క్రీస్తుకు జెందినవనియు పాఠకులు గ్రహింతురుగాక. "పురాతన కాలము మొదలుకొని శాశ్వతకాలము ఆయన (వారికి) ప్రత్యక్షమగు చుండెను." (మీకా 5: )

క్రీస్తు రెండవసారి ప్రత్యక్షమైనప్పుడు ప్రతీ నేత్రము ఆయనను చూచును; ఆయన పొడిచిన వారును చూచెదరు; భూజనులందరు అయనను చూచి రొమ్ము కొట్టుకొందురు; అవును ఆమేన్! ప్రకటన 1:7.

సీ॥ సాధుసుందరసింగ్ – సత్యవేదంబును చింపి కాల్చియు
క్రీస్తు శిష్యుడయ్యె;
భక్తసింగానాడు – బైబిలున్ ద్వేషించి
శక్తిగలిగిన క్రీస్తు భక్తుడయ్యె;
పండితోత్తముడైన – పురుషోత్తముడు కూడ
పఠించి గ్రంథము ప్రభునిగొల్చె
రామభక్తుండగు – రామిరెడ్డిగారు నాడు దర్శించి
క్రీస్తుకు దాసుడయ్యె;

వే॥ గీ॥ క్రీస్తునెందరో ద్వేషించి – వాస్తవయగ
తెలిసికొన్నారు అయనే – దేవుడంచు
మోసపోనేల? మిత్రమా! – మోక్షమొంద
క్రీస్తే మార్గంబు సత్యంబు – విశ్వసించు.

ప్రశ్న :– ఎవరైనను రక్షకుడగు క్రీస్తు నంగీకరింవక దేవుని ప్రార్థించ ముక్తి పొందలేరా?

జవాబు :– దేవుని నమ్మికొని అయనచే యివ్వబడిన గాలిని, నీటిని స్వీకరింపక ఎవరును యీ లోకమందు జీవింపలేరు. అటులే దేవునివలన అనుగ్రహింపబడిన అయన రక్షణయగు క్రీస్తును లూకా 2:32 స్వీకరింపక యెవరైనను సరే ముక్తిని పొందలేరు.

కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవము గలవాడు; కుమారునికియందు విశ్వాసముంచువాడే నిత్యజీవముగలవాడు; కుమారునికి విధేయుడు కానివాడు జీవముచూడడు (కలిగియుండడు) గాని, దేవుని ఉగ్రత వానిమీద నిలిచియుండును" యోహాను 3:3 యేసుక్రీస్తు "నా విషయమై అభ్యంతరవడనివాడు ధన్యుడని" చెప్పెను. లూకా7:23.

శ్రీ శ్రద్ధానంద స్వాములవారు తుదకిట్లు వ్రాసిరి –
"అసతోమాసద్గమయ – తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ." – (బృహదారణ్య కోపనిషత్ 1-3-4)

అను ఉపనిషద్వాక్యమే మనకు శరణ్యము. పై సంస్కృత వాక్యముల భావమేమనగా – ఓ దేవా! నన్ను అసత్యము నుండి సత్యమునకును, చీకటినుండి వెలుగునకును, మరణము నుండి వెలుగునకును నడిపించుము.

క్రీస్తు ఋషివాక్యములకు యిటుల ప్రత్యుత్తర మిచ్చుచున్నాడు–
"అహమేవ సత్యశ్చ; అహమేవ జగతోజ్యోతిః, అహమేవ జీవనశ్చ. అహమేవ పంథాః, నాన్యేనోపాయేన మనుష్యః పితః సమీపమా